RNI No : TELTEL/2022/85167

# పద్మక్రాంతి

(వాస్తవాలు వెలుగులోకి)


తెలుగు దినపత్రిక

సంపుటి : 03 | సంచిక : 119 | రంగారెడ్డి | ఎడిటర్ : గంజి వెంకటేశ్ | శుక్రవారం , ఏప్రిల్ 18 , 2025 | పేజీలు : 8 | వెల: 3 రూ

Volume: 03 | Issue :119 | Rangareddy | Editor: Ganji Venkatesh | Friday, April 18, 2025 | Pages:8 | Price: 3/-

## మోడీ పర్యటనతో ఏర్పాట్లలో ప్రభుత్వం

### మే 2న పనుల పునఃప్రారంభానికి రానున్న ప్రధాని



అమరావతి,ఏప్రిల్17(పద్మక్రాంతి): రాజధాని అమరావతి నిర్మాణాల పునఃప్రారంభోత్సవానికి ప్రధాని నరేంద్ర మోడీ పర్యటన ఖరారైంది. మే 2న సాయంత్రం 4 గంటలకు రాజధాని పనులను ప్రధాని ప్రారంభించ నున్నారు. పునఃప్రారంభోత్సవ కార్యక్రమం కోసం సచివాలయం వెనక బహిరంగ సభ వేదికను ఏపీ సర్కారు ఎంపిక చేసింది. ఇందుకోసం ఇప్పటికే ప్రభుత్వం ఏర్పాట్లు ప్రారంభించింది. ప్రధాని పర్యటన ఏర్పాట్ల కోసం మంత్రుల కమిటీ-ని ప్రభుత్వం నియమించింది. మరోవైపు భద్రతా ఏర్పాట్లను ఎస్పీజీ బృందం పర్యవేక్షిస్తోంది.

## హైదరాబాద్ ఇడి కార్యాలయం ముందు కాంగ్రెస్ ధర్నా




- రాహుల్‌కు ఇమేజీని తట్టుకోలేకే కుట్ర కేసులు
- మోడీ తీరుపై మండిపడ్డ పిసిసి చీఫ్ మహేశ్ కుమార్
- బిజెపి కుట్రల పార్టీ అన్న వర్కింగ్ ప్రసిడెంట్ జగ్గారెడ్డి

హైదరాబాద్,ఏప్రిల్17(పద్మక్రాంతి): నేషనల్ హెరాల్డ్ కేసులో ఏఐసీసీ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ పేర్లను ఛార్జ్‌షీట్‌లో చేర్చడాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు హైదరాబాద్‌లో ధర్నా చేపట్టారు. ఏఐసీసీ పిలుపు మేరకు బషీర్‌బాగ్‌లోని ఈడీ కార్యాలయం వద్ద ఆందోళనకు దిగారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌గౌడ్ నేతృత్వంలో నిర్వహించిన ఈ నిరసన కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో

మిగతా 3 లో

# రాష్ట్రంలో అభివృద్ధికి ఊతమివ్వండి

- మెట్రో విస్తరణకు రూ.11,693 కోట్లు రుణమివ్వండి
- జైకా ప్రతినిధులతో సిఎం రేవంత్ భేటీ




హైదరాబాద్,ఏప్రిల్17(పద్మక్రాంతి): రాష్ట్రంలో చేపడుతున్న పలు అభివృద్ధి పనులకు నిధులను సమీకరించేందుకు తెలంగాణ ప్రభుత్వం జైకాతో చర్చలు జరిపింది. జపాన్ లో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం




గురువారం జపాన్ ఇంటర్నేషనల్ కోఆపరేషన్ ఏజెన్సీ జైకా ఉన్నత యా-జమాన్యంతో సమావేశమైంది. ముఖ్యమంత్రితో పాటు- ప్రభుత్వ ఉన్నతాధికారులు జైకా సీనియర్ వైస్ ప్రెసిడెంట్ శ్రీ షోహెయ్ హరా, ఆ సంస్థ సీనియర్ మేనేజర్లు ఈ సమావేశంలో పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మెట్రో రైలు రెండో దశ, మూసీ పునరుజ్జీవనం, రీజనల్ రింగ్ రోడ్డు నుంచి అవుటర్ రింగ్ రోడ్డుకు అనుసంధానించే రేడియల్ రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు ఆర్థిక సాయం అందించాలని జైకాను కోరింది. పెట్టుబడిదారులను ఆకర్షించేలా తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సానుకూల విధానాలు, ప్రపంచ పెట్టుబడుల గమ్యస్థానంగా హైదరాబాద్ను అత్యంత ఆకర్షణీయమైన

మిగతా 3 లో

## కంచె గచ్చబౌలి భూములను కాపాడాం



### బిఆర్ఎస్ హయాంలో అడ్డగోలుగా భూముల అమ్మకాలు

### పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఆరోపణ

హైదరాబాద్,ఏప్రిల్17(పద్మక్రాంతి): కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమిని ప్రైవేటుపరం చేసే ఆలోచన ప్రభుత్వానికి లేదని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ అన్నారు. ప్రైవేటు వ్యక్తిపరం అవుతున్న భూములను కాంగ్రెస్ ప్రభుత్వం కాపాడుకుందని చెపా-్పరు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలా అప్పనంగా భూములను అమ్మడం జరగలేదని అన్నారు. గాంధీ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఏఐ ఫేక్ వీడియోలు చూసి ప్రధాని మోదీ కూడా పొరపాటు-పడ్డారన్నారు. ఫేక్ వీడియోలు అని తెలిశాక.. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఎక్స్‌లో పెట్టిన వీడియోలు తొలగించినట్లు చెప్పారు. సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చాక కూడా భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు. గత భారాస ప్రభుత్వం

మిగతా 3 లో

## ఆయారామ్..గయారామ్ సంస్కృతి కాంగ్రెస్‌దే



- ఇందిర నుంచే ఫిరాయింపుల దుర్మార్గం
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్

హైదరాబాద్,ఏప్రిల్17(పద్మక్రాంతి): పార్టీ ఫిరాయింపులపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. పార్టీ ఫిరాయింపుల సంస్కృతి తీసుకొచ్చిందే ఇందిరాగాంధీ అని కేటీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ...ఫిరాయింపుల ద్వారా అపహాస్యం చేశారని అన్నారు. ఈ దేశంలో ఆయా రామ్.. గయా రామ్ ఫిరాయింపుల సంస్కృతిని తీసుకువచ్చింది హర్యానాలో నాటి ఇందిరా గాంధీ. 2004లో కాంగ్రెస్ పార్టీతో కలిసి మేం పోటీ- చేశాం. 26 మంది ఎమ్మెల్యేలు మా పార్టీ తరపున గెలిస్తే అందులో పది మందిని కాంగ్రెస్ పార్టీ గుంజుకుంది. తెలంగాణలో పార్టీ ఫిరాయింపుల సంస్కృతికి బీజం వేసింది కాంగ్రెస్. మొన్నటికి మొన్న మా ఎమ్మెల్యేలను కూడా కాంగ్రెస్ గుంజుకుంది అని కేటీఆర్ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎవరూ పడగొట్టాల్సిన అవసరం లేదు. ప్రజల్లోనే తిరుగుబాటు వచ్చి కూలిపోతుంది. రేవంత్ రెడ్డి చేస్తున్న లుచ్చా పనులకు ప్రజలే బుద్ధి చెప్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఐదు సంవత్సరాలు అధికారంలో ఉండాలి. రేవంత్ రెడ్డినే ముఖ్యమంత్రిగా ఉండాలి. అలా

మిగతా 3 లో

## రాష్ట్రపతిని సుప్రీం ఎలా ఆదేశిస్తుంది

- రాజ్యాంగాధిపతినే నిర్దేశిస్తారా
- గవర్నర్ల తీర్పుపై ఉపరాష్ట్రపతి ఆగ్రహం



న్యూఢిల్లీ,ఏప్రిల్17(పద్మక్రాంతి): గవర్నర్లు పంపే బిల్లులపై రాష్ట్రపతి నిర్ణయం తీసుకోవడానికి గడువును నిర్ణయించిన సుప్రీంకోర్టు ఇటీవలి తీరు-్పను ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖర్ విమర్శించారు. అలాంటి ఆదేశం దేశ అత్యున్నత కార్యాలయం రాజ్యాంగ పా-త్రను దెబ్బతీస్తుందని అన్నారు. న్యాయ-స్థానాలు రాష్ట్రపతికి ఆదేశాలు ఇచ్చే పరిస్థితి ఉండకూడదని స్పష్టం చేశారు. రాజ్యాంగం ఆర్టికల్ 145(3) కింద చట్టాన్ని అర్థం చేసుకునే అధికారాన్ని న్యాయవ్యవస్థకు ఇస్తుందని, కానీ కోర్టులు రాష్ట్రపతికి ఆదేశాలు జారీ చేయడానికి అధికారం ఇవ్వలేదని ఆయన అన్నారు. రాజ్యాంగం ప్రకారం మీకు ఉన్న ఏకైక హక్కు ఆర్టికల్ 145(3) కింద రాజ్యాంగాన్ని అర్థం చేసుకోవడం. అక్కడ ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది న్యాయమూర్తులు ఉండాలని ఉపాధ్యక్షుడు అన్నారు. కాగా.. రాష్ట్ర గవర్నర్లు పంపే బిల్లులపై రాష్ట్రపతికి నిర్దిష్ట -టైమ్‌లైన్ విధిస్తూ సుప్రీంకోర్టు సంచలన తీర్పునిచ్చింది. గవర్నర్లు పంపే బిల్లులపై రాష్ట్రపతి 3 నెలల్లోగా నిర్ణయం తీసుకోవాల్సిందేనని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. తమిళనాడుకు అసెంబ్లీ ఆమోదించిన 10 బిల్లులను రాష్ట్ర గవర్నర్ ఆర్ఎన్ రవి ఆపి ఉంచడంపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఏదైనా బిల్లును రాష్ట్రపతి ఆమోదం కోసం నిలిపి ఉంచాల్సి వస్తే గవర్నర్ తీసుకోవాల్సిన అత్యధిక గడువు నెలరోజులు మాత్రమేనని తీర్పు ఇచ్చింది. ఈ అంశంపై తాజాగా ఉప రాష్ట్రపతి వ్యాఖ్యానించారు.

## గ్లోబల్ యంగ్ లీడర్‌గా రామ్మోహన్ నాయుడు




- వరల్ ఎకనామిక్ ఫోరం గ్లోబల్ జాబితాలో ప్రకటన
- తనకు దక్కిన అరుదైన అవకాశమన్న రామ్మోహన్

న్యూఢిల్లీ,ఏప్రిల్17(పద్మక్రాంతి): వరల్డ్ ఎకనామిక్ ఫోరం గ్లోబల్ యంగ్ లీడర్ జాబితాలో తెదేపా ఎంపీ, కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడుకి స్థానం లభించింది. ప్రపంచవ్యాప్తంగా తమ రంగాల్లో ఉత్తమ నాయకత్వ ప్రతిభ

మిగతా 3 లో

## కాంగ్రెస్ నేతలను బిజెపి భయపడుతోంది



- అందుకే కాంగ్రెస్ అగ్రనేతలపై కేసులు
- 2029లో బిజెపికి నూకలు చెల్లినట్లే
- డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క

హైదరాబాద్,ఏప్రిల్17(పద్మక్రాంతి): కాంగ్రెస్ నేతలను చూసి బిజెపి భయపడుతోందని.. అందుకే తప్పుడు కేసులు పెడుతున్నారని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. కాంగ్రెస్ అగ్ర నేతలు రాహుల్, సోనియా గాంధీలపై ఈడీ నమోదు చేసిన చార్జ్‌షీట్ కు నిరసనగా హైదరాబాద్ లోని ఈడీ ఆఫీసు ముందు చేపట్టిన ధర్నాలో డిప్యూటీ సిఎం పాల్గొని మాట్లాడారు. సోనియా, రాహుల్ కేసులకు భయపడరని చెప్పారు. బ్రిటిష్ వారికే ఆ కుటుంబం భయపడలేదని.. మోడీకి రాహుల్ గాంధీ భయపడతారా..? అని అన్నారు. దేశం కోసం త్యాగం చేసిన వారి రక్తం రాహుల్ గాంధీలో పారుతుందన్నారు. కేసులు పెడతా.. జైల్లో పెడతా అంటే

మిగతా 3 లో

## బిజెపిని ఓడించడమే మా ప్రథమ లక్ష్యం



- కేసులతో కాంగ్రెస్ అగ్రనేతలను ఇరికించేయత్నం
- ఇడి కార్యాలయం ముందు ధర్నాలో మీనాక్షి నటరాజన్

హైదరాబాద్,ఏప్రిల్17(పద్మక్రాంతి): బీజేపీని ఓడగొట్టడమే మా లక్ష్యం అని కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ చెపా-్పరు. నేషనల్ హెరాల్డ్ కేసు చార్జ్‌షీట్‌లో రాహుల్ గాంధీ, సోనియాగాంధీల పేర్లు చేర్చడంపై కాంగ్రెస్ శ్రేణులు అగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే గురువారం హైదరాబాద్‌లోని ఈడీ కార్యాలయం ముందు కాంగ్రెస్ నేతలు ధర్నాకు దిగారు. ఈ ధర్నాలో టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వ-

మిగతా 3 లో

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
(ప్రజలవాణి ప్రజలపక్షం) తెలుగు దినపత్రిక

## సంపాదకీయం

# గవర్నర్ వ్యవస్థ రద్దు కోసం పోరాడాలి !

సుప్రీం కోర్టు ఇటీవల అనేక చారిత్రక తీర్పులను వెలువరిస్తోంది. అనేక విషయాల్లో మార్గనిరద్దేశనం చేస్తోంది. ఇవన్నీ కూడా పాలకులకు కనువిప్పు కావాలి. రాజకీయ నాయకులపై కేసులు కావచ్చు..వారి ఆస్తులు కావచ్చు..గవర్నర్ వ్యవస్థ కావచ్చు..ఇలా అనేక త చారిత్రక తీర్పులు వస-త్తున్నాయి. ఇకపోతే

గవర్నర్ వ్యవస్థ ఆరోవేలు లాంటిది. దానితో ఆడుకోవడం రాజకీయ నాయకులకు అవసరం. అందుకే గవర్నర్ వ్యవస్థను ఎత్తేయలేకపోతున్నారు. దేశంలో ఈ వ్యవస్థ వల్ల ఏటా వేలకోట్లు దుర్వినియోగం అవుతున్నాయి. రాజకీయ పాచికలు ఆడేందుకు కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ ఉపయోగించు కుంటోంది తప్ప ప్రజలకు నేరుగా ఉపయోగం లేదు. అంతేకుండా రాష్ట్రాల్లో అనవసర అధికార కేంద్రంగా మారింది. దీనిని ఎత్తేయాలని ఎన్టీఆర్ సహా అందరూ డిమాండ్ చేసినవారే. కానీ వినేదెవ్వరు... వినిపించే దెవ్వరు అన్న చందంగా ఇప్పుడు పరిస్థితి తయారయ్యింది. గవర్నర్ పోస్టు లేకుండా ప్రభుత్వం నడుస్తుంది. కానీ దీనివల్ల ఉపయోగం లేదని తెలిసినా కొనసాగిస్తున్నారు. తమ రాజకీయ పబ్బం గడుపుకోవడానికి ఉపయోగిస్తున్నారు. అధికారంలో కాంగ్రెస్, ఉన్నా, ఇప్పుడు బిజెపి ఉన్నా ఒరిగిందేమీ లేదు. అందుకే దివంగత ఎన్టీఆర్ దీని రద్దు కోసం ఆనాడు గట్టిగానే డిమాండ్ చేశారు. కమ్యూనిస్టులు కూడా ఇవే డిమాండ్ చేస్తున్నారు. అయితే కాంగ్రెస్, బిజెపిలు మాత్రం రోరు మెదపడం లేదు. ఇటీవల తమిళనాడు వ్యవహారం తీసుకుంటే ఎంత రచ్చయ్యిందో చూశాం. గతంలో బెంగాల్లోనూ, కేరలలోనూ ఇదే తరహా రాజకీయాలు నడిపారు. తెలంగాణ గవర్నర్గా ఉన్న తమిళసై సైతం ఇదే తరహాలో వ్యవహరించింది.

కేరళ, పశ్చిమబెంగాల్, మహారాష్ట్ర, తెలంగాణ వంటి పలు రాష్ట్రాల గవర్నర్లు కేంద్ర ప్రభుత్వ తాబేదార్లు గా వ్యవహరించిన సంగతి తెలిసిందే. గవర్నర్ల వైఖరిని వ్యతిరేకిస్తూ కేరళ ప్రభుత్వం న్యాయపోరాటం చేస్తోంది. కేరళ ప్రభుత్వం లేవనెత్తిన అంశాల ప్రాధాన్యతను, ఔచిత్యాన్ని ఈ తీర్పు నొక్కిచెప్పింది. కేరళ మాజీ గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్ కూడా రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన పలు బిల్లులను నిలిపివేసిన సంగతి తెలిసిందే. తమిళనాడు గవర్నర్ ఆర్.ఎన్.రవి. ఇటీవల సుప్రీంతో చివాట్లు తిన్నారు. అంతేగాకుండా ఆయన ప్రమేయం లేకుండానే బిల్లులను పాస్ చేస్తున్నట్లు సుప్రీం ధర్మాసనం తేల్చి చెప్పింది. అనేక చారిత్రాత్మక తీర్పులను వెలువరిస్తున్న సుప్రీంకోర్టు...మరో చారిత్రాత్మక తీర్పుతో తమిళనాడు గవర్నర్ చెంపచెల్లుమనిపించింది. గవర్నర్ల మితిమీరిన నిరంకుశ పోకడలకు వ్యతిరేకంగా సర్వోన్నత న్యాయస్థానం ఇచ్చిన ఈ తీర్పు...బిజెపి కాంగ్రెస్లకు కనువిప్పుకావాలి. కాంగ్రెస్ కాలం నుంచే గవర్నర్ వ్యవస్థను రాజకీయపునరావాస కేంద్రాలుగా మార్చుకుంది. బిజెపి కూడా దానిని కొనసాగించింది. తమిళనాడు గవర్నర్ రవి అనుసరించిన తీరుపై సుప్రీం తీర్పు రాజ్యాంగ వ్యవస్థను బలోపేతం చేసేదిగా ఈ తీర్పు... సహజంగానే డిఎంకె ప్రభుత్వానికి భారీ విజయంగా చూడాలి.. నిరంకుశత్వానికి వ్యతిరేకంగా ఫెడరలిజం బలోపేతానికి జరుగుతున్న పోరాటానికొక ఊతం. రాష్ట్ర ప్రభుత్వాల హక్కులకో రక్షణ కవచం. ఈ తీర్పు ఒక్క తమిళనాడుకు మాత్రమే పరిమితమైనది కాదు. మొత్తం భారతదేశంలోని రాష్ట్రాలన్నింటికీ సంబంధించినది. జస్టిస్ జె.బి.పార్దివాలా, జస్టిస్ మహాదేవన్లతో కూడిన ధర్మాసనం ఇచ్చిన తీర్పు సూటిగా ఉంది. ఇందులో ఎలాంటి అనుమానాలు లేవు. అంతేకాదు గవర్నర్లు ఎంతో ఉండాలో నిర్దేశించింది. నెలలోగా బిల్లులను ఆమోదించాలని చెప్పింది. లేకుంటే అవి బిల్లులగా మారుతాయని తేల్చింది. ఈ తీర్పు ఎలాంటి అనుమానాలు లేకుండా చాలా స్పష్టంగా వుంది. గవర్నర్లంటే... కేంద్ర ప్రభుత్వానికి ఊడిగం చేసే దుస్సంప్రదాయానికి ఈ తీర్పు చెల్లుచీటీ రాసింది. బిజెపి ఎక్కడా ఈ తీర్పుపై మాట్లాడ లేదు.

రాజ్యాంగానికి దెబ్బపడకుండా చూస్తామని చెప్పలేదు. గవర్నర్ అంటే కేంద్ర ప్రభుత్వ కనుసన్నల్లో మెలగవలసిన వ్యక్తి కాదని, ఆ పదవి రాజ్యాంగబద్ధమైన స్వతంత్ర వ్యవస్థ అని గతంలో 'ఎస్.ఆర్ బొమ్మై వర్సెస్ భారత ప్రభుత్వం' కేసులో సుప్రీంకోర్టు స్పష్టమైన తీర్పునిచ్చింది. తాజాగా తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వం పంపిన బిల్లులను ఆమోదించకుండా తనవద్దే తొక్కిపెట్టిన గవర్నర్ వైఖరిని సర్వోన్నత న్యాయస్థానం తీవ్రంగా తప్పుబట్టింది. 'కీలకమైన 10 బిల్లులను ఆమోదించకుండా తన వద్దనే తొక్కిపెట్టి , ఆయన తీసుకున్న నిర్ణయం, వ్యవహరించిన తీరు చట్టవిరుద్ధం, ఏకపక్షం' అని అభివర్ణించింది. తమిళనాడు గవర్నర్ రవి తన నియామకం జరిగిన నాటినుంచీ ఇలాగే వ్యయహరించారు. ఒకసారి శాసనసభ బిల్లులను ఆమోదించిన తర్వాత వాటిపై నిర్ణయం తీసుకోవడానికి న్యాయ-స్థానం కాలపరిమితిని కూడా నిర్దేశిరచింది. ఈ బిల్లులకు సంబంధించి గవర్నర్ తీసుకున్న చర్యలన్నీ రద్దవుతా యని, అసెంబ్లీ... గవర్నర్కు తిరిగి పంపిన తేదీ నుంచి ఈ బిల్లులన్నీ ఆమోదం పొందినట్లు- పరిగణించాలని సుప్రీం స్పష్టం చేసింది. అంతేకాదు, గవర్నర్ రవి చిత్తశుద్ధితో వ్యవహరించలేదని కోర్టు తప్పుబట్టింది. ప్రజలచే ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వాల సలహా మేరకు గవర్నర్ వ్యవహరించాలని, రాష్ట్రాలను వీటో చేసే అధికారం రాజ్యాంగం వీరికి ఇవ్వలేదని కోర్టు పునరుద్ఘాటించింది. రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజావసరాలు, సంక్షేమం కోసం చట్టాలను రూపొందిస్తాయి. వాటిని నిరోధించే వైఖరి రాజ్యాంగ విరుద్ధం. రాష్ట్ర ప్రభుత్వానికి అడ్డుపడటం గవర్నర్ పని కాదని ఎత్తిచూపుతూ...గవర్నర్ రవి అడ్డుకున్న పది బిల్లులను సుప్రీం ఆమోదించింది. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని సమర్థించే ఈ తీర్పు...అసెంబ్లీ హక్కులను హరించే గవర్నర్ల వైఖరికి ఒక హెచ్చరిక. కేంద్ర బిజెపి ప్రభుత్వ విధానాలకు చెంపపెట్టు లాంటిదని కడా చెప్పకతప్పదు. అంబేద్కర్ యంతికి ముందు వచ్చిన ఈ తీర్పు రాజ్యాంగాన్ని కాలరాస్తున్న వారికి కనువిప్పుకావాలి. ఈ సందర్భంగా ఉటంకించిన సుప్రీంకోర్టు పాలకులకు గట్టిగానే చురకలు వేసింది. ఈ క్రమంలో వచ్చిన ఈ తీర్పుతో...అస్పష్టతకు తెరపడింది. బిల్లులపై సంతకం చేయడానికి రాజ్యాంగం నిర్దిష్ట సమయాన్ని పేర్కొనలేదని చేసే వాదనలకు సుప్రీంకోర్టు చెక్ పెట్టింది. ఈ తీర్పుతో అయినా గవర్నర్ వ్యవస్థ పనిలేదని గుర్తించాలి. దీనిని రద్దు చేసేందుకు అంతా ఉద్యమించాలి.

# కాశ్మీర్‌పై మరోమారు పాక్ ప్రేలాపనలు

■ దానిని విస్మరించలేమన్న పాక్ ఆర్మీ చీఫ్



న్యూఢిల్లీ,ఏప్రిల్17(పద్మక్రాంతి):

భారత్ గతంలో చేసిన తప్పిదాల కారణంగా కాశీ÷-మర్ విషయంలో నేటికీ అనేక సవాళ్లు ఎదుర్కొంటోంది. అనేక సందర్భాల్లో పాక్‌ను కట్టిపడేసే అవకాశం వచ్చినా, బంగ్లా విముక్తి సమయంలో అవకాశం వచ్చినా చేజార్చుకుంది. ఆక్రమిత కాశ్మీర్‌ను ఆనాడే లాగేసుకుని ఉంటే ఇవాళ ఈ సమస్య ఉండేది కాదు. ఇవన్నీ మరచి పాక్ తన వక్రబుద్ధిని వదలుకోవడం లేదు. అంతర్జాతీయ వేదికలపై ఎన్ని సార్లు ఎదురుదెబ్బలు తాకినా పాకిస్థాన్ తన వైఖరిని మార్చుకోవడం లేదు. అదేపనిగా కాశ్మీర్ విషయంలో నానా గడ్డి కరుస్తోంది. జమ్మూకశ్మీర్ పేరు చెప్పి, భారత్‌ను నిందలపాలు చేయాలని పాకులాడి బోర్లా పడుతున్నా దాని వక్ర బుద్ధి మారడం లేదు. తాజాగా పాక్ ఆర్మీచీఫ్ అసిమ్ మునీర్ మళ్లీ కశ్మీర్ అంశాన్ని లేవనెత్తారు. అది తమ జీవనాడి అని, దానిని మర్చిపోలేమని వ్యాఖ్యానించారు. ఇంతకన్నా దారుణం మరోటి ఉండదు. ఇస్లామాబాద్‌లో ఓవర్సీస్ పాకిస్థానీస్ కన్వెన్షన్‌లో మునీర్ మాట్లాడారు. విదేశాల్లో నివసిస్తోన్న పాకిస్థానీయులంతా దేశ రాయబారులు. మీరు ఉన్నతమైన భావజాలం, సంస్కృతికి చెందినవారనే విషయాన్ని మర్చిపోకూడదు. మీరు మీ పిల్లలకు పాక్ స్టోరీ చెప్పాలి. హిందువులతో పోలిస్తే మనం భిన్నమని మన పూర్వీకులు భావించారు. మన సంస్కృతి, ఆచార సంప్రదాయాలు, ఆశయాలు భిన్నం. అదే రెండు దేశాల సిద్ధాంతానికి పునాది వేసింది. ఈ దేశం ఏర్పాటు- కోసం మన పూర్వీకులు ఎంతో పోరాడారు. ఈ స్టోరీని తర్వాత తరాలకు చెప్పడం మర్చిపోవద్దు. అప్పుడే వారికి పాకిస్థాన్‌తో ఉన్న బంధం దృఢంగా ఉంటుందని మాట్లాడారు. ఉగ్రవాద కార్యకలాపాల వల్ల పాకిస్థాన్‌కు పెట్టుబడులు రాకపోవచ్చని చాలామంది భయపడుతున్నారు. ఉగ్రవాదులు దేశ భవిష్యత్తును హరించగలరని మీరు భావిస్తున్నారా..?అంటూ భారత సైన్యాన్ని ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేశారు. పాక్‌కు బలోచిస్థాన్ గర్వకారణమన్నారు. అలాగే కశ్మీర్ గురించి మాట్లాడుతూ.. ఈ విషయంలో మా వైఖరి స్పష్టం. కశ్మీర్ సోదరులను మేం అలా వదిలేయం అంటూ బీరాలు పలికారు. దీనిపై తరచూ పాక్ ఇదే విధంగా మాట్లాడుతోంది. నిజంగానే ఆక్రమిత కాశ్మీర్ గురించి మనం పోరాటం చేస్తే తప్ప ఇది సమసి పోయేలా లేదు. పాక్‌ను ఎండగట్టాలంటే ఆక్రమిత కాశ్మీర్ గురించి పోరాడాలి. అప్పుడే పాక్‌ను కంట్రోల్ చేయగలమని గుర్తించాలి.

# కడియం లక్ష్యంగా బిఆర్ఎస్ విమర్శలు

■ పరస్పర విమర్శలతో రాజకీయ కాక

జనగామ,ఏప్రిల్17(పద్మక్రాంతి):



ఉమ్మడి వరంగల్ జిల్లాలో రాజకీయం వేడేక్కింది. నేతల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. కడియం కాంగ్రెస్‌లో చేరడంతో బిఆర్ఎస్ నేతలు విమ్శలకు పదను పెడుతున్నారు. ప్రధానింగా జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్యలు అదేపనిగా విమర్శలు చేయడం, దానికి ధీటుగా కడియం శ్రీరి ఎదురదాడికి దిగడంతో రాజకీయం రక్తి కడుతోంది. ఇంతకాలం వరకూ భాయ్ భాయ్ అంటూ తిరిగిన నేతలు.. ఒక్కసారిగా మెడలో కండువా మారడంతో బద్ధ శత్రువులైపోయారు. మొన్నటి వరకూ కలుపుగోలుగా తిరిగిన నేతలు మాటల దాడి చేసుకుంటున్నారు. వరంగల్ ఎంపీ సీటు విషయంలో పార్టీ మారిన కడియం శ్రీహరిపై బీఆర్ఎస్ నేతలు మండిపడుతున్నారు. ఈ క్రమంలో కడియం శ్రీహరికి డాక్టర్ రాజయ్య సవాల్ విసిరారు. స్టేషన్‌ఘన్‌పూర్‌లో అభివృద్ధిపై చర్చకు సిద్ధమా అంటూ ఛాలెంజ్ చేశారు. త్వ-రలో కడియం విదేశీ ఆస్తుల వివరాలు బయటపెడతానన్నారు. కడియంపై మాజీ మంత్రి దయాకర్ రావు సెటైర్లు వేశారు. కడియం జీవిత చరిత్ర మొత్తం తన చేతిలో ఉందన్నారు. టైం వచ్చిన రోజు బయటపెడతాన్నారు. కడియం శ్రీహరి వల్ల కాంగ్రెస్‌కి త్వరలో పెనుప్రమాదం పొంచి ఉందంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. 2, 3 నెలల్లో స్టేషన్‌ఘన్‌పూర్‌కు ఉప ఎన్నికలు వస్తా-యంటున్నారు. సుప్రీం తీర్పుతో కడియంకు కూడా నోటీసులు వస్తాయన్నారు. ఆయన మాజీ కాక తప్పదని అంటున్నారు. అయితే ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, రాజయ్యపై మండిపడ్డారు కడియంశ్రీహరి. లిఫ్ట్ ఇరిగేషన్‌లో పల్లా లంచాలు తీసుకుంటే.. దళితబంధులో రాజయ్య లంచాలు తీసుకున్నారని ఆరోపించారు కడియం. వరంగల్ జిల్లాలో బీఆర్ఎస్ వర్సెస్ కడియం అన్నట్లుగా మారింది రాజీయం. కడియం టార్గెట్‌గా బీఆర్ఎస్ నేతలు ప్రచారం మొదలెట్టారు. ఈవిమర్శల దాడి ముందుముందు ఇంకెత వరకూ వెళ్తోందో చూడాలి.

# నేడు ప్రపంచ వారసత్వ దినోత్సవం

హైదరాబాద్,ఏప్రిల్17(పద్మక్రాంతి):

ఏటా ఏప్రిల్ 18న ప్రపంచ వారతస్వ దినోత్సవాలు జరుపుకుంటున్నాం.

పురాతన కట్టడాల పరిరక్షణ కోసం ఏటా ఏప్రిల్ 18వ తేదీన వారసత్వ కట్టడాల పరిరక్షణ, వార-సత్వ కట్టడాలను రక్షించుకోవాలని అవగాహన, ప్రచారం కోసం 1982లో మొదట ఇంటర్నేషనల్ కౌన్సిల్ ఆన్ మోనుమెంట్స్ అండ్ సైట్స్ (ఐకోమస్) ప్రారంభించగా, దాన్ని యునెస్కో 1983లో గుర్తించి ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కట్టడాల్లో ఉత్సవాలను నిర్వహిస్తోంది. గతంలో రామప్ప నిర్మించి 800 ఏళ్లు పూర్తి చేసుకున్న సమయంలో ఆల యంలో ఉత్సవాలు నిర్వహించగా యునెస్కో ప్రపంచ వారసత్వ కట్టడంగా ప్రకటించిన తర్వాత రామప్పతోపాటు దేశంలోని 40 ప్రపంచ వారసత్వ కట్టడాల్లో వేడుకలు నిర్వహించారు. ఇక నుంచి ఏటా రామప్పలో ఉత్సవాలు జరుగనున్నాయని గతంలో ప్రభుత్వం ప్రకటించింది.


ప్రపంచ వారసత్వ దినోత్సవం రోజున అంతర్జాతీయ పురాతన కట్టడాలు, స్థలాల పరిరక్షణ పట్ల ప్రజల్లో అవగాహన కల్పించి వార-సత్వ సంపద ప్రాధాన్యతను తెలియజేసేలా వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అంతేకాకుండా, ప్రపంచవ్యాప్తంగా దాదాపు 800 ప్రపంచ స్థాయి పురాతన కట్టడాలు, స్థలాలను గుర్తించి వాటిని పరిరక్షిస్తున్నారు. ఆదేశిక సూత్రాల్లోని వారసత్వ పరిరక్షణ అంశాల ఆధారంగా 1984, జనవరి 27న అప్పటి భారతదేశ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ చైర్మన్‌గా భారత జాతీయ సంస్కృతి వారసత్వ సంస్థ (ఇండియన్ నేషనల్ ట్రస్టు ఫర్ ఆర్ట్ అండ్ కల్చరల్ హెరిటేజ్ -ఇంటాక్) అనే సంస్థ ఏర్పాటు-చేసింది. ఈ ఇంటాక్ సంస్థకు




దేశవ్యాప్తంగా 190 చాప్టర్లు ఉన్నాయి. దీనికితోడుగా, భారతదేశ వారసత్వ సంపద విలువ, వాటి పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కలిపించేందుకు అనేక కార్యక్రమాలను నిర్వహిస్తోంది.

# 17న ప్రపంచ హిమోఫిలియా దినోత్సవం

## రక్తం గడ్డకట్టక పోవడం కూడా ఓ రకం వ్యాధే




న్యూఢిల్లీ,ఏప్రిల్17(పద్మక్రాంతి):

ఏటా ఏప్రిల్ 17న ప్రపంచ హిమోఫిలియా దినోత్సవ జరుపుకుంటారు.

.హిమోఫిలియా వ్యాధి మరియు ఇతర రక్తస్రావ లోపాల గురించి ప్రజల్లో అవగాహన పెంచడం ప్రపంచ హిమోఫిలియా దినోత్సవం ముఖ్య ఉద్దేశ్యం... ఏప్రిల్ 17 నే ఎందుకు వరల్డ్ ఫెడరేషన్ ఆఫ్ హిమోఫిలియా ను స్థాపించిన ఫ్రాంక్ ష్నాబెల్ ఏప్రిల్ 17 న జన్మించాడు. ఈయన జ్ఞాపకార్థం ఈయన పుట్టినరోజైన ఏప్రిల్ 17 ను ప్రపంచ హిమోఫిలియా దినోత్సవంగా ప్రతి సంవత్సరం నిర్వహిస్తుంది. హిమోఫిలియా అంటే.. మనిషికి గాయం అయినప్పుడు రక్తం కారుతుంది. అయితే, కొంతసేపటి తరువాత రక్తం గడ్డకట్టుతుంది. రక్తం గడ్డకట్టకుండా, రక్తం కారడాన్ని హిమోఫిలియా అంటారు. హిమోఫిలియాను ప్రధానంగా రెండు రకాలుగా విభజించుకోవచ్చు. హిమోఫిలియా ఎ రకంలో ఫ్యాక్టర్ 8 లోపం, బి రకంలో ఫ్యాక్టర్ 9 లోపం కనబడుతుంది. దాదాపు 90శాతం మందిలో ఎ రకమే కనబడుతుంది. మరో 9 శాతం మందిలో బి రకం, మిగతా ఒక శాతం మందిలో ఫ్యాక్టర్ 11, 5 లోపం వంటి ఇతరత్రా రకాల హిమోఫిలియా కనబడుతుంది. 70 శాతం వంశపారంపర్యంగానూ, 30 శాతం ఆకస్మిక జన్యు మార్పిడి కారణంగా, పుట్టుకతో వచ్చే ఈ వ్యాధి వలన వ్యాధిగ్రస్తులు ఏటా పెరుగుతున్నారని సర్వేలు చెబుతున్నాయి.ఎక్కువ శాతం మగపిల్లలోనే ఈ వ్యాధి ఉంటుంది. ప్రతి పదివేల మందిలో ఒకరికి ఈ వ్యాధి ఉంటుంది. వ్యాధిని గుర్తించడం ఎలా.. రక్తం గడ్డకట్టకపోవడం ఈ వ్యాధి ప్రధాన లక్షణం.శరీరంలో గాయాలు అయినప్పుడు, ఏదైనా శస్త్ర చికిత్స జరిగినప్పుడు, ప్రమాదాలు జరిగినపుడు రక్తం గడ్డకట్టకుండా నిరంతరంగా రక్తం స్రవించడం, గాయాలు మానకపోవడం, ముక్కు నుండి రక్తం కారడం, చిగుళ్లు, మల, మూత్రం ద్వారా రక్తం స్రవించడం. సమస్య తీవ్రంగా ఉన్నవారిలో ఇంజెక్షన్ తీసుకున్న చోట పెద్దగా ఉబ్బటం, అక్కడక్కడా చర్మం నల్లగా కమిలినట్టు కనిపించటం వంటివీ వేధిస్తుంటాయి. కొందరికి ఎలాంటి కారణం లేకుండానే ఉన్నట్టుండి ఒంట్లోనూ రక్తస్రావం కావొచ్చు. ఇలా కండరాల్లోకి, కీళ్లలోకి రక్తస్రావం కావటం వల్ల తీవ్రమైన నొప్పి, వాపుతో పిల్లలు విలవిల్లాడిపోతారు. తరచుగా రక్తస్రావమైతే కీళు పెద్దగా ఉబ్బి, ఆకారం మారిపోవచ్చు. ఈ అవకరం శాశ్వతంగానూ ఉండిపోతుంది. కాబట్టి దీనిపై అవగాహన కలిగి ఉండటం అవసరం. గాయం నుంచి స్రవిస్తున్న రక్తం ఎంతకీ గడ్డకట్టకపోతే, ఐసు గడ్డను గాయంపై పూసి, తక్షణమే వైద్యుడిని సంప్రదించాల్సి ఉంటుంది.

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
తెలుగు దినపత్రిక

# హైదరాబాద్ ఇడి కార్యాలయం ముందు కాంగ్రెస్ ధర్నా

మొదటి పేజీ తరువాయి






ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం, ఈడీ వైఖరికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దేశ వ్యాప్తంగా బీజేపీ ఫాసిస్టు పాలన చేస్తోందని టీ-పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఈ సందర్భంగా ఆరోపించారు. రాహుల్ గాంధీకి పెరుగుతున్న ఇమేజ్ ఓర్వలేక మోదీ సర్కార్ అక్రమ కేసుల కుట్రలకు తె-రలేపిందని విమర్శించారు. తెలంగాణ ప్రజలకు నిజాలు తెలియాలని ధర్నా చేస్తున్నామని అన్నారు. హైదరాబాద్‌లోని ఈడీ ఆఫీసు ఎదుట ఇటీ-కాంగ్రెస్ ఆధ్వర్యంలో అందుకే ధర్నా చేశామని అన్నారు. ఈ ధర్నాలో మహేష్ కుమార్ గౌడ్ పాల్గొని మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ పేపర్ అయిన నేషనల్ హెరాల్డ్ పేపరుకి రూ.90 కోట్లు రుణం ఇస్తే మనీలాండరింగ్ జరిగినట్లు ఎలా అవుతుందని ప్రశ్నించారు. రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే సోనియా గాంధీ, రాహుల్ గాంధీపై అక్రమ కేసులు పెట్టారని ఆరోపించారు. మనీలాండరింగ్ కేసు కక్ష్య సాధింపు చర్యలేనని చెప్పారు. నేషనల్ హెరాల్డ్ పత్రికకు సంబంధించి ఎలాంటి లావాదేవీలు జరగలేదని స్పష్టం చేశారు. మోదీ హవా తగ్గుతున్న క్రమంలో రాహుల్ గాంధీ ఇమేజ్‌ను బద్నాం చేసేందుకు అక్రమ కేసులు పెట్టారని ఆరోపించారు. గాంధీ కుటు-ంబం ఏనాడూ కేసులకు భయపడింది లేదని అన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నవారు బీజేపీ పార్టీలో ఒక్కరూ లేరని చెప్పారు. మోదీకి కనువిప్పు కలిగేలా దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ధర్నా చేస్తున్నారని తెలిపారు. రాహుల్ గాంధీ ఒక ఫైటర్ అని అభివర్ణించారు. దేశ ప్రజా గొంతుక రాహుల్ గాంధీ అని కొనియాడారు. రాహుల్ సంకల్పం ముందు ఈ కుట్రలు, అక్రమ కేసులు బలాదూర్ అని చెప్పారు. కుల గణనతో రాహుల్ గాంధీ మోదీకి రాజకీయ మరణ శాసనం రాశారని ఆరోపించారు. బీహార్ ఎన్నికల్లో ఓటమి భయంతోనే రాహుల్ గాంధీ , సోనియా గాంధీపై అక్రమ కేసులు పెట్టారని ఆరోపించారు. ఎన్నికలు రాగానే ప్రతి పక్షాలపై ప్రభుత్వ దర్యాప్తు సంస్థలను వాడడం మోదీ - అమిత్ షాకి అలవాటుగా మారిందని విమర్శలు చేశారు. గుజరాత్‌లో ఏఐసీసీ సమావేశాలతో బీజేపీ నేతల్లో వణుకు మొదలైందని అన్నారు. దేశం కోసం గాంధీ కుటుంబం చేసిన త్యాగాలు అసమానమైనవని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. ఇదిలావుంటే సంగారెడ్డి పోస్టాఫీస్ వద్ద టీ-పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తదితరులు ధర్నా చేశారు. నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా, రాహుల్ గాంధీ పేర్లను ఈడీ ఛార్జ్ షీటులో చేర్చడాన్ని వ్యతిరేకిస్తూ ఆందోళన చేపట్టారు.

ఈ ధర్నాలో సంగారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మీడియాతో మాట్లాడారు. రాహుల్ గాంధీది క్షమించే గుణం.. మోదీ, అమిత్ షాలది కుట్ర గుణమని ఆరోపించారు. బీజేపీనీ అధికారంలోకి తెచ్చిన అద్వానీని ప్రధాన మంత్రిని ఎందుకు చేయలేదని అదే సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ... మన్మోహన్ సింగ్‌ను ప్రధాన మంత్రిని చేశారని గుర్తుచేశారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీలకు మోదీ, అమిత్ షాలకు నక్కకు నాగలోకానికి ఉన్న తేడా ఉందని విమర్శించారు. స్వాతంత్ర్య సమరాన్ని ఉధృతం చేసేందుకు, ప్రజలను ఉద్యమానికి సమాయత్తం చేసేందుకు పుట్టిన పేపరే నేషనల్ హెరాల్డ్ అని జగ్గారెడ్డి గుర్తుచేశారు. నేషనల్ హెరాల్డ్ పెట్టినప్పుడు మోదీ, అమిత్ షాలు పుట్టనేలేదన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో బీజేపీ నేతల పాత్ర లేదని జగ్గారెడ్డి పేర్కొన్నారు

# బిజెపిని ఓడించడమే మా ప్రథమ లక్ష్యం

మొదటి పేజీ తరువాయి

స్వాతంత్ర్య ఉద్యమంలో నెహ్రూ తలొగ్గలేదని చెప్పారు. కుట్రలో భాగంగానే రాహుల్, సోనియా గాంధీలపై కేసు పెట్టారన్నారు. సంస్థను కాపాడేందుకు ప్రయత్నిస్తే కేసులు పెట్టి విచారణకు పిలుస్తారా అని ప్రశ్నించారు. కేంద్రం తీరును ప్రతి ఒక్కరూ ఎండగట్టాలన్నారు. తప్పుడు కేసులు పెట్టే వ్యవస్థ మారాలన్నారు. కార్పొరేట్ సంస్థలపై బీజేపీ ఆధారపడుతోందని భట్టి ఆరోపించారు. ప్రధాని నరేంద్ర మోడీకి రాహుల్ గాంధీని రాజకీయంగా ఎదుర్కొనే ధైర్యం లేకే కేంద్ర దర్యాప్తు సంస్థలతో తప్పుడు కేసులు పెట్టిస్తున్నారని ఎమ్మెల్సీ అద్దంఇక దయాకర్ విమర్శించారు. బ్రిటీష్ వలస పాలకులకే వెనకడుగు వేయని కాంగ్రెస్ నాయకులు, మోడీకి భయపడతారని భావించడం బీజేపీ నేతల అహంకారానికి నిదర్శనమని పేర్కొన్నారు. తమ నేతలపై కుట్రలు పన్నుతున్న మోడీ, అమిత్ షాలపై ఆయన పెద్ద కేడీలు అంటూ తీవ్ర విమర్శలు చేశారు.నేషనల్ హెరాల్డ్ కేసులో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలను ఈడీ ఛార్జ్‌షీట్‌లో చేర్చడాన్ని తీవ్రంగా ఖండిస్తూ టీ-పీసీసీ నేతృత్వంలో హైదరాబాద్‌లోని ఈడీ కార్యాలయం ఎదుట కాంగ్రెస్ కార్యకర్తలు పెద్దఎత్తున నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ మంత్రులు, మాజీ ఎంపీలు, పార్టీ ముఖ్య నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో పోరాడిన కుటుంబాన్ని ఈ రోజు కక్షపూరితంగా టార్గెట్ చేయడాన్ని అడ్డగొట్టాలని, ప్రజలు దీనిపై స్పందించాలని దయాకర్ పేర్కొన్నారు. రాహుల్ గాంధీ, సోనియా గాంధీలకు సొంత ఇల్లు లేకపోయినా, దేశాన్ని త్యాగాలు చేస్తూ సేవ చేస్తున్నారు. అలాంటి వారి పై కుట్రలు చేస్తే, దేశవ్యాప్తంగా కాంగ్రెస్ వాదులు ఒక్కటవుతారని హెచ్చరించారు. 2029లో బీజేపీ ప్రభుత్వాన్ని కేంద్రంలో నుంచి గద్దె దించి తిప్పికొట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయని స్పష్టం చేశారు. రాహుల్ గాంధీపై జరుగుతున్న కుట్ర దేశ ప్రధాన ప్రతిపక్ష నాయకుడిని రాజకీయంగా తొలగించాలన్న కుట్ర అని అభిప్రాయపడ్డారు. దేశంలో బీజేపీ విద్వేషాలను వ్యాపింపజేస్తుంటే, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ప్రేమను పంచుతున్నాడని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టే బాధ్యత కాంగ్రెస్ పార్టీదేనని, అక్రమాలపై ప్రశ్నించే వారిని ఈడీ, ఐటీ- దాడులతో బెదిరించేందుకు ప్రయత్నిస్తున్న మోడీ ప్రభుత్వాన్ని ప్రజలే సరైన గుణపాఠం చెబుతారని దయాకర్ హెచ్చరించారు.

# రాష్ట్రంలో అభివృద్ధికి ఊతమివ్వండి

మొదటి పేజీ తరువాయి




నగరంగా అభివృద్ధి చేసేందుకు చేపట్టిన మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల గురించి ముఖ్యమంత్రి ఈ సమావేశంలో వివరించారు. కేంద్ర ప్రభుత్వంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా రూ. 24,269 కోట్ల అంచనాలతో చేపట్టనున్న మెట్రో రైలు రెండో దశ ప్రతిపాదనలు ఇప్పటికే కేంద్రం తుది పరిశీలనలో ఉన్నాయని జైకా బృందానికి వివరించారు. ఈ ప్రాజెక్టుకు అవసరమయ్యే వ్యయంలో 48 శాతం.. అంటే రూ.11,693 కోట్లు-. రుణం అందించి మద్దతు ఇవ్వాలని కోరారు. భారత ప్రభుత్వ విదేశీ రుణ నిబంధనలను రాష్ట్ర ప్రభుత్వం ఖచ్చితంగా పాటిస్తుందని చెప్పారు. మెట్రో తో పాటు- మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టుకు మరియు కొత్త రేడియల్ రోడ్లకు నిధులు సమకూర్చాలని ముఖ్యమంత్రి కోరారు.

హైదరాబాద్ నగరాన్ని న్యూయార్క్, టోక్యో లాంటి ప్రపంచ నగరాలతో సమానంగా అభివృద్ధి చేయాలనే తన ఆలోచనలను ముఖ్యమంత్రి వారితో పంచుకున్నారు. జైకాకు, తెలంగాణతో ఏళ్లకేళ్లుగా సంబంధాలున్నాయని జైకా సీనియర్ వైస్ ప్రెసిడెంట్ శ్రీ షోహెయ్ హరా అన్నారు. మెట్రో రైలు విస్తర-ణతో పాటు-, అర్హతలున్న ఇతర అభివృద్ధి ప్రాజెక్టులకు జైకా నుంచి ఆర్థిక సాయం పొందేందుకు కేంద్ర ప్రభుత్వాన్ని సంప్రదించాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర పరిశ్రమలు, ఐటీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, సీఎం ముఖ్య కార్యదర్శి వి. శేషాద్రి, మెట్రో రైలు ఎండీ ఎన్వీఎస్ రెడ్డి, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, తెలంగాణకు చెందిన ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.



# కంచె గచ్చబౌలి భూములను కాపాడాం

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్ చుట్టూ వేల ఎకరాల భూములను విక్రయించింది. కేటీ-ఆర్ తన అనుయాయులకు వేల ఎకరాలను అప్పనంగా కట్టబెట్టారు. ఎకరం రూ.100 కోట్లు- పలికే భూములను రూ.30 లక్షలకే విక్రయించారు. భారాస ప్రభుత్వానికి హైకోర్టు ఎన్నోసార్లు మొట్టికాయలు వేసిందని మహేశ్‌కుమార్ గౌడ్ విమర్శించారు.

# గ్లోబల్ యంగ్ లీడర్‌గా రామ్మోహన్ నాయుడు

మొదటి పేజీ తరువాయి

వరల్డ్ ఎకనామిక్ ఫోరం ఎంపిక చేస్తుంది. ఈసారి భారత్ నుంచి ఏడుగురు ఎంపికయ్యారు. ఇందులో ఎపి నుంచి రామ్మోమన్ నాయుడు ఎంపికయ్యారు.

దీనిపై రామ్మోహన్ నాయుడు స్పందిస్తూ వరల్డ్ ఎకనామిక్ ఫోరం ద్వారా ' యంగ్ గ్లోబల్ లీడర్'గా ఎంపిక కావడాన్ని గొప్ప గౌరవంగా భావిస్తున్నట్లు చెప్పారు. ముఖ్యమైన, ప్రభావితమైన నిర్ణయాలు తీసుకునే స్థానంలో భారత య-ువత ప్రాధాన్యం పెరుగుతోందన్నారు. నిజాయితీ, నూతన ఆలోచనలతో ప్రజలకు సేవ చేయాలని ఈ గుర్తింపు మరింత గుర్తు చేస్తుందని ఆయన అన్నారు. 2014లో 26 ఏళ్ల అతి చిన్న వయసులో పార్లమెంట్ సభ్యుల్లో ఒకరిగా ఉన్న రామ్మోహన్ నాయుడు.. 2024 నుంచి ప్రధాని నరేంద్ర మోదీ మంత్రివర్గంలో క్యాబినెట్ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఆయన నాయకత్వంలో పౌర విమానయాన శాఖ కొత్త పుంతలు తొక్కుతోంది. విమానాశ్రయాల్లో మౌలిక సదుపాయాల కల్పన నుంచి.. దేశంలోని వివిధ మారుమూల ప్రాంతాలకు వైమానిక సేవలను అభివృద్ధి చేసేందుకు ఆయన ఎంతో కృషి చేస్తున్నారు. యంగ్ గ్లోబల్ లీడర్‌గా ఎంపికైన రామ్మోహన్ నాయుడుకి సీఎం చంద్రబాబు అభినందనలు తెలిపారు. ఈ ప్రతిష్ఠాత్మక గుర్తింపు దేశానికి, ముఖ్యంగా తెలుగువారికి గర్వకారణమన్నారు. ప్రజాసేవలో రామ్మోహన్ అంకితభావం.. యువతకు స్ఫూర్తినిస్తూనే ఉంటుందన్నారు. రామ్మోహన్ యంగ్ గ్లోబల్ లీడర్‌గా ఎంపిక కావడం ఏపీకి, భారత్‌కు గర్వకారణమని మంత్రి లోకేశ్ అన్నారు. ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు నుంచి ప్రేరణ పొందడం సంతోషంగా ఉందన్నారు. మరిన్ని ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు.

# కాంగ్రెస్ నేతలను బిజెపి భయపడుతోంది

మొదటి పేజీ తరువాయి

రరావు, ఎంపీ వెంకట్, మాజీ ఎంపీ విహెచ్‌తో పాటు-తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీనాక్షి నటరాజన్ మాట్లాడుతూ.. బీజేపీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేస్తూ, కాంగ్రెస్ పార్టీ తప్పుడు వ్యవహారాలపై పోరాటం చేస్తుందని ప్రకటించారు. గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా రాహుల్ గాంధీ, ప్రధాని నరేంద్ర మోడీకి తగిన సందేశాన్ని పంపినట్లు ఆమె తెలిపారు. మోడీ సర్కార్ కక్షపూరిత రాజకీయాలు చేస్తూ, రాహుల్ గాంధీకి నోటీసులు ఇచ్చింది. ఇప్పుడు దేశంలో ఆందోళన పరిస్థితి నెలకొంది. భవిష్యత్తు తరానికి మంచి జరుగుతుందో లేదో అనే భయం ప్రజల మదిలో పెరిగిందన్నారు.

కుంభమేళా సందర్భంలో కూడా కుల వివక్ష చూపించారని మండిపడ్డారు. హిందూ రాష్ట్రంలో పేద గుడిసెలో నివసించే ప్రజలను చెత్త వేసేదగ్గర, డంపింగ్ యార్డ్ వద్ద ఉంచుతారు. ఈ సమయములో వారు హిందువులా కాకుండా మానవత్వాన్ని కోల్పోతారని ఆమె అన్నారు. పేద ప్రజల పక్షాన నిలబడినప్పుడు, కేంద్రం వారిని ఈడీ కేసులతో వేధించడంతో పాటు విచారణలు పెట్టి హరితమైన పరిస్థితులను తయారు చేస్తుందని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో కులగణన , ఎస్సీ వర్గీకరణలాగా రాహుల్ గాంధీ దేశమంతటా ఇదే విధానం కోరుకుంటు-న్నారని ఆమె తెలిపారు. ఈ దేశంలో సమానత్వాన్ని, సామాజిక న్యాయం అందించాలంటే కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని ఆమె అన్నారు. నేషనల్ హెరల్డ్, ఒక నాన్ ప్రాఫిట్ సంస్థగా, అవినీతి లావాదేవీలు జరపలేదని చెప్పడం వాస్తవమేనని, కానీ ఈడీ మాత్రం మనీలాండరింగ్ కేసులు ఎక్కించేసిందని ఆమె మండిపడ్డారు. ఇటు-వంటి పరిస్థితులు గతంలో కూడా ఉండే, అప్పట్లో ఇందిరా గాంధీ పోరాటం చేశారు. ఇప్పుడు మన వంతు అని ఆమె వ్యాఖ్యానించారు. ట్రంప్ నిర్ణయాలపై మోడీ ఎందుకు మౌనంగా ఉంటు-న్నారు? ఆయన ట్రంప్ స్నేహితుడే కదా. అయితే, ట్రంప్ నిర్ణయాలతో దేశానికి నష్టం జరుగుతుంటే మోడీ ఎందుకు మాట్లాడకుండానే ఉంటారు? అని ఆమె ప్రశ్నించారు. ధనికుడు అయినా, పేదుడు అయినా, వారి ఓటు- విలువ ఒక్కటే అని, సామాజిక న్యాయం అందరికీ సమానంగా అందాలంటే, కొత్త నినాదంతో ముందుకు సాగాలన్నారు అదే కాంగ్రెస్ పార్టీ లక్ష్య-ంమని ఆమె తెలిపారు. రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే మా పోరాటమని ఆమె ఉద్ఘాటించారు.

# సొరగం మార్గంలో కొనసాగుతున్న సహాయకచర్యలు

## మూడు షిఫ్టుల్లో ముమ్మరంగా పనులు

అచ్చంపేట,ఏప్రిల్17(పద్మక్రాంతి):

శ్రీశైలం ఎడమ గట్టు సొరంగంలో గల్లంతైన కార్మికుల ఆచూకీ కోసం మూడు షిఫ్టులుగా రెస్క్యూ ఆపరేషన్ కొనసాగిస్తున్నామని ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటి వెల్లడించారు. ఘటన జరిగి 54 రోజులుగా గడుస్తున్నా గల్లంతైన వారి జాడ తెలియరాకపోవడంతో కార్మికుల కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాగా ఎస్ఎల్‌బీసీ చేపట్టిన సహాయక చర్యలపై ప్రత్యేక అధికారి గురువారం కూడా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్ఎల్‌బీసీ టన్నెల్ లోపల కొనసాగుతున్న సహాయక చర్యలను వివరించారు. ప్రమాదంలో చిక్కుకున్న కార్మికుల ఆచూకీ తెలుసుకునేందుకు డీ-1, డీ- 2 ప్రాంతాలలో అన్వేషణ జరిగిందని, ప్రస్తుతం డీ-2 ప్రాంతంలో పూర్తిస్థాయిలో మట్టి తవ్వకాలు, టీ-బీఎం కత్తిరింపు పనులు కొనసాగుతున్నాయని వివరించారు. డీ-2 ప్రాంతంలో 5 ఎస్కవేటర్ల సహాయంతో పెద్ద బండ రాళ్లను తొలగిస్తూ , అత్యధికంగా ఉన్నటు-వంటి మట్టిని కన్వేయర్ బెల్ట్ గుండా టన్నెల్ బయటకీ పంపుతున్నామని వెల్లడించారు. ఊట నీటిని నిర్విరామంగా బయటకు పంపించేస్తున్నట్లు-తెలిపారు. టన్నెల్ లోపల ప్రమాదం సంభవించిన ప్రాంతాన్ని నిషిద్ధ ప్రదేశంగా గుర్తించి కంచె ఏర్పాటు-చేసినట్లు-, టన్నెల్ నిపుణులు ప్రమాద ప్రదేశాన్ని నిరంతరం పరిశీలనలో ఉంచినట్లు-, సహాయక చర్యల్లో పాల్గొంటు-న్న సిబ్బందికి తగు జాగ్రత్తలు సూచించినట్లు- పేర్కొన్నారు. ఈ సమీక్ష సమావేశంలో కేంద్ర రాష్ట్ర సహాయక బంధాల ఉన్నతాధికారులు, జేపీ కంపెనీ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆయారామ్..గయారామ్

# సంస్కృతి కాంగ్రెస్‌దే

మొదటి పేజీ తరువాయి

అయితే మరో 20 ఏళ్ల వరకు ఎవరు కాంగ్రెస్‌కు ఓటు వేయరు. ఈ దిక్కుమాలిన ప్రభుత్వాన్ని కూలగొట్టే ఆలోచన ఎజెండా మాకు లేదు. అవ-సరమైతే ఈ ప్రభుత్వాన్ని ప్రజలే రోడ్డుపై నిలదీస్తారు.. ఇంతకంటే పెద్ద పెద్ద నియంతల్ని ప్రజలు మట్టిలో కలిపారు అని కేటీఆర్ పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి ఓ పిరికి సన్నాసి. దర్శనం వెంకటయ్య అనే ఒక దళిత వృద్ధున్ని తీసుకుపోయి జైల్లో పెట్టించాడు. సోషల్ మీడియా కంటే ఎక్కువగా క్షేత్రస్థాయిలోనే రేవంత్ రెడ్డి ప్రభుత్వం మీద వ్యతిరేకత ఉంది. ప్రజలు విమర్శిస్తే ఫీడ్ బ్యాక్ లాగా తీసుకోవాలి. అదే ప్రజాస్వామిక స్ఫూర్తి అని కేటీఆర్ పేర్కొన్నారు.

## తార్నాక జంక్షన్‌లో

# నేటి నుంచి రాకపోకలు

## యూటర్న్‌లు ఎత్తేసిన ట్రాఫిక్ పోలీసులు

హైదరాబాద్,ఏప్రిల్17(పద్మక్రాంతి):

గత కొన్ని రోజులుగా మూసి ఉన్న తార్నాక జంక్షన్ మళ్లీ వాహనదారులకు అందుబాటులోకి రానుంది. తార్నాక జంక్షన్‌ను రీ ఓపెన్ చేసేందుకు సిటీ ట్రాఫిక్ పోలీసులు ఏర్పాట్లు చేశారు. ఉస్మానియా యూనివర్సిటీ వైపు నుంచి లాలాపేట్ వైపు వాహనాలు నేరుగా రాకపోకలు సాగించేందుకు ఏర్పాట్లు చేశారు. శుక్రవారంనుంచి మే 2 వరకు ట్రయల్ రన్ నిర్వహించ నున్నారు. మొత్తం 15 రోజుల ట్రయల్ రన్ అనంతరం.. శాశ్వతంగా ఆ జంక్షన్‌ను వినియోగంలోకి తీసుకురానున్నట్లు పోలీసులు తెలిపారు. ప్రస్తుతం తార్నాక జంక్షన్ క్లోజ్ చేసి ఉండటం వల్ల ఉస్మానియా వర్శిటీ, లాలాపేట మధ్య నేరుగా రాకపోకలు సాగించే వీలు లేకుండా పోయింది. వర్శిటీ నుంచి లాలాపేట వెళ్లాలంటే తార్నాక జంక్షన్ నుంచి మెట్టుగూడ వైపు ముందుకు వెళ్లి యూ టర్న్ తీసుకోవాల్సి వస్తోంది. అలాగే.. లాలాపేట్ నుంచి వర్శిటీ వైపు రావాలంటే తార్నాక జంక్షన్ నుంచి హబ్సిగూడ వైపు ముందుకు వెళ్లి యూటర్న్ తీసుకోవాల్సి వస్తోంది. దీంతో సమయంతో పాటు ఇంధనం కూడా వృథా కావడంతో ప్రయాణికులు నిరసలను తెలిపారు. ఇప్పటికే పెట్రోల్ ధరలు సెంచరీ దాటి చుక్కలు చూపిస్తుండగా.. ఈ యూటర్న్‌లు వాహనదారులుగా ఇబ్బందిగా మారాయి. ఈ నేపథ్యంలో తార్నాక జంక్షన్‌ను తెరవాలని గతకొద్ది రోజులుగా వాహనదారులు డిమాండ్ చేస్తున్నారు. వారి విజ్ఞప్తిని పరిగణలోకి తీసుకున్న ట్రాఫిక్ పోలీసులు.. మళ్లీ జంక్షన్‌ను రీ ఓపెన్ చేసేందుకు సిద్ధమయ్యారు. దీంతో తార్నాక ప్రాంతవాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇకపోతే ఆర్టీసీ క్రాస్‌రోడ్డులో కూడా ఇలాంటి పరిస్థితి ఉ ంది. దీనిని కూడా పునరుద్దరించాలని కోరుతున్నారు.

# భారీ లాభాల్లో ముగిసిన స్టాక్‌మార్కెట్లు

న్యూఢిల్లీ,ఏప్రిల్17(పద్మక్రాంతి):

భారత స్టాక్ మార్కెట్ సూచీలు గురువారం భారీ లాభాలతో ముగిశాయి. ఈ ఉదయం నుంచీ ఏకబిగిన పెరుగుతూ పోయాయి. ఉదయం సెన్సెక్స్, నిఫ్టీ, సూచీలు స్వల్ప నష్టాల్లో ఉన్నా.. తర్వాత నుంచి భారీగా పరుగులు పెట్టాయి. ఒక దశలో నిఫ్టీ 23,861 పాయింట్ల దగ్గర గరిష్టాన్ని తాకింది. సెన్సెక్స్ 78, 566 పాయింట్ల గరిష్టానికి వెళ్లింది. మార్కెట్లు- ముగిసే సమయానికి సెన్సెక్స్ 1508.91 పాయింట్లు- (1.96 శాతం) లాభంతో.. 78,553.20 వద్ద, నిఫ్టీ 414.45 పాయిం(1.77శాతం) లాభంతో.. 23,851.65 పాయింట్ల వద్ద నిలిచాయి. బ్యాంక్ నిఫ్టీ 1,172.45 పాయింట్లు- పెరిగింది. ఆటో, ఫార్మా, ఫైనాన్షియల్ కంపెనీ స్టాక్స్ భారీ ర్యాలీ తీశాయి. దాదాపు 2340 షేర్లు ఇవాళ పుంజుకోవడం విశేషం. 1468 షేర్లు క్షీణించాయి. 149 షేర్ల విలువలో ఎలాంటి మార్పు లేకుండా స్తబ్దుగా ఉన్నాయి. టెలికాం, ÷ఖ బ్యాంక్, ఆయిల్ గ్యాస్, ఫార్మా, ఆటో, ఎనర్జీ, ప్రైవేట్ బ్యాంక్ 1-2 శాతం పెరిగాయి. అన్ని రంగాల సూచీలు లాభాల్లో ముగిశాయి. ఇఊ÷ూ మిడ్‌క్యాప్, స్మాల్ క్యాప్ ఇండెక్స్ ఒక్కొక్కటి 0.5 శాతం పెరిగాయి. భారతీ ఎయిర్-టె-ల్, ఒఈఒఈఒ బ్యాంక్, బజాజ్ ఫైనాన్స్, సన్ ఫార్మా, ఎటర్నల్ నిఫ్టీలో ప్రధానంగా లాభాలను ఆర్జించగా, విప్రో, హీరో మోటోకార్ప్, -టె-క్ మహీంద్రా, కోల్ ఇండియా ఇంకా ఓ÷ఔ స్టీల్ నష్టపోయాయి.

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
(వాస్తవాలు వెలుగులోకి)
తెలుగు దినపత్రిక

## మృతుని కుటుంబానికి క్వింటా బియ్యం రూ.3వేల ఆర్థిక సాయం

**బీ.ఆర్.ఎస్ పార్టీ నాగారం మండల అధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య**



**నాగారం, ఏప్రిల్ 17 (తుంగతుర్తి పద్మక్రాంతి ప్రతినిధి) :**

నాగారం మండలం ఫణిగిరి గ్రామంలో సంపతి వెంకటయ్య ఇటీవల మరణించగా బీ.ఆర్.ఎస్ పార్టీ నాగారం మండల అధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య గురువారం మృతుని నివాసానికి వెళ్లి మృతుని చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు. 100 కేజీల బియ్యం, 3000 రూ-పాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో నాతి మహేష్ , జంపాల రాజు, ముదిగొండ లాజర్ , ఆవుల సతీష్ , మామిడి మల్లయ్య , కడారి పద్మయ్య, గడ్డల ఉపేందర్ , తీగుళ్ల రాములు , సంపతి సోమయ్య , సట్టు వీరన్న , కర్నె మాణిక్యం , శిగ వీరన్న , ఆకారపు శ్రీను , కొమిరే వెంకన్న , కడారి వెంకన్న , చిలుకూరి మణికుమార్, జంపాల శోభన్ బాబు, వేల్పుల వెంకన్న, ఎర్ర అశోక్ నంద, సురేష్, మహేష్, మధు, నరేష్, శేఖర్, లాలు, విష్ణు, సంతు, షణ్ముక్ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీలకు ఎన్నికలు లేవు.. కేంద్రం నుంచి నిధులు రావు..

**సర్పంచులు లేక నిలిచిపోయిన 15వ ఆర్థిక సంఘం నిధులు...**

**పద్మ క్రాంతి, ఏప్రిల్ 17, దేవరకద్ర :**

గ్రామ పంచాయతీలకు ఇప్పట్లో స్థానిక సంస్థఎన్నికలు లేకపోవడం వల్ల సర్పంచులు లేక 15వ ఆర్థిక సంఘం నిధులు నిలిచిపోవడంతో గ్రామాల్లో అభివృద్ధి పనులు పూర్తిగా కుంటుపడుతున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికల కోసం గ్రామీణ ప్రాంతాలలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు సిద్ధం కావడంతో బిసి కులగన సర్వే సక్రమంగా లేకపోవడంతో ఎన్నికలకు కాస్త బ్రేక్ పడింది. 2024- 25 ఆర్థిక సంవత్సరంలో కేంద్ర నుంచి 1,514 కోట్లు రాష్ట్రానికి రావాల్సి ఉన్నది. గ్రామ పంచాయతీలలో సర్పంచులు ఉంటేనే నిధులు వచ్చే అవకాశం ఉంటుందని పలువురు మాజీ సర్పంచ్ అంటున్నారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి15 నెలలు గడుస్తున్న కూడా ఇప్పటివరకు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకపోవడం చాలా విడ్డూరంగా ఉన్నదని ప్రజలు విమర్శిస్తున్నారు.ఈ ఏడాదిలో స్థానిక సంస్థలు ఎన్నికలు నిర్వహించకపోతే గ్రామ పంచాయతీలకు వచ్చే 1514 కోట్ల కేంద్ర నిధులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కోల్పోనున్నదని మాజీ సర్పంచ్ అంటున్నారు.అందుకు కేంద్రం నుంచి 15వ ఆర్థిక సంఘం నిధులు వెంటనే రావాలంటే త్వరగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని మాజీ సర్పంచులు ప్రజలు కోరుతున్నారు. సర్పంచుల స్థానంలో ప్రత్యేక అధికారులు ఉన్నా కూడా గ్రామాలలో అభివృద్ధి పనులు ఏమాత్రం ముందుకుసాగడం లేదని ప్రజలు అంటున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామాలలో రిజర్వేషన్ కోసం ఎదురుచూస్తున్నారు.

## బి.ఆర్.ఎస్ పార్టీ రజతోత్సవ సభ విజయోత్సవం చేయాలి

**- భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి**




**యాదాద్రి భువనగిరి జిల్లా, ఏప్రిల్ 17 (పద్మక్రాంతి ప్రతినిధి) :**

బీబీనగర్ పట్టణ కేంద్రంలో ఫేమస్ ఫంక్షన్ హాల్ లో బి.ఆర్.ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై తేదీ 27 ఏప్రిల్ 2025 న, వరంగల్ జిల్లా ఎల్కతుర్తి లో జరిగే బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను ప్రపంచంలోనే కనీవినీ ఎరుగని రీతిలో సభకు ప్రజలు తరలిరావాలని, బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్ పిలుపునిచ్చిన సందర్భంగా బీబీనగర్ మండల బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశంలో మండలంలోని ప్రతి గ్రామంలో నుండి ప్రతి ఒక్కరిని కలిసి బిఆర్ఎస్ పార్టీ 25 సంవత్సరాల రజతోత్సవ సభకు ఆహ్వానించాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ కమిటీ అధ్యక్షులు బొక్క జయపాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ ఎరుకల సుధాకర్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గాదె కవిత నరేందర్ రెడ్డి, చెంగల్ వెంకట కిషన్ రావు, ఆకుల ప్రభాకర్, ఆర్యవైశ్య జిల్లా మహాసభ అధ్యక్షులు మల్ల గారి శ్రీనివాస్, మాజీ మండల అధ్యక్షులు పిట్టల అశోక్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు బాలచందర్, సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు మంచాల రవికుమార్ , మైనార్టీ నాయకులు మొహమ్మద్ కుతుబుద్దీన్ , బీబీనగర్ మండలంలోని మాజీ సర్పంచులు, గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులు , యూత్ నాయకులు అనుబంధ సంస్థల నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## ప్రశ్నించే ప్రతిపక్షాల గొంతు నొక్కుతున్న బీజేపీ ప్రభుత్వం.




**పద్మక్రాంతి, (కూకట్ పల్లి, ప్రతినిధి)**

కేంద్ర సంస్థలని బీజేపీ, ప్రభుత్వ ప్రయోజనాలకు వాడుకుంటోందని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ఆరోపించారు . కూకట్‌పల్లి వై జంక్షన్ వద్ద కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు సతీష్ రెడ్డి నేతృత్వంలో నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ పేర్లను చార్జ్‌షీట్‌లో చేర్చడాన్ని ఖండిస్తూ నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ టిపిసిసి అధ్యక్షుడు మహేష్ గౌడ్ పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా ఈడి కార్యాలయాల ఎదుట ఆందోళన చేపడుతున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వ సంస్థలు సిబిఐ, ఈడీని బీజేపీ జేబు సంస్థల్లా వాడుకుంటూ ప్రతిపక్షాలపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని విమర్శించారు. ప్రజలు ఈ అన్యాయాన్ని గమనిస్తున్నారని త్వరలోనే బీజేపీకి తగిన బుద్ధి చెపుతారని ఆయన వెల్లడించారు. గొంతు నొక్కడమే పరిపాలన అనుకుంటూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పాలన సాగిస్తోందని అన్నారు.ఈ కార్యక్రమానికి బండి రమేష్ ఆధ్వర్యంలో పార్టీనాయకులు కాంగ్రెస్ కార్యకర్తలు స్థానికులు మూసాపేట చౌరస్తా నుంచి ఈ డి కార్యాలయానికి పెద్ద ఎత్తున ర్యాలీగా తరలి వెళ్లారు.. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మార్కెటింగ్ కమిటీ మెంబెర్స్, టెంపుల్ కమిటీ మెంబర్స్ ,బ్లాక్ అధ్యక్షులు, బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, డివిజన్ అధ్యక్షులు, డివిజన్ మహిళా అధ్యక్షురాలు , యూత్ కాంగ్రెస్, %అంబఱ% నాయకులు, మైనారిటీ నాయకులు, %ంఎ% సెల్ నాయకులు, బీసీ సెల్ నాయకులు మరియు కార్యకర్తలు మరియు కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గుర్తింపు సంఘం ప్రతినిధులతో ఏరియా స్థాయి నిర్మాణాత్మక సమావేశం.




**పద్మక్రాంతి, ఏప్రిల్ 17, (పెద్దపల్లి ప్రతినిధి)**

రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలో గుర్తింపు సంఘం అయినటువంటి సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ప్రతినిధులతో గురువారం జి.యం. కార్యాలయంలో ఏరియా స్థాయి నిర్మాణాత్మక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఏరియాకు సంబంధించిన పలు అంశాలపై రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు లతో గుర్తింపు సంఘం బ్రాంచ్ కార్యదర్శి ఎం.రామచంద్రారెడ్డి, ఇతర సభ్యులు చర్చించారు. ఈ సమావేశంలో భాగంగా ఓసిపి-2 ఇ.పి.ఆపరేటర్స్ ఉద్యోగులకు విశ్రాంతి గది నిర్మించడం, ఓసిపి-2 నందు నూతన మరుగుదొడ్లు, సెప్టిక్ ట్యాంకు నిర్మించడం, ఓసిపి-1, ఓసి పి-2 ఉపరితల గనులలో భారీ యంత్రాల ఎ.సి.లు మరమ్మతు చేయించడం, ఎస్.ఎం.ఎస్. ప్లాంట్ నుండి ఓసిపి-1 లారీ చెక్ పోస్ట్ వరకు గల రోడ్డు వెడల్పు చేయడం, ఓసిపి-1 లోని ఫేస్-2 కార్యాలయాన్ని వాడుకలోకి తీసుకురావడం, అడ్రియాల లాంగ్ వాల్ గని నందు విధులు నిర్వహిస్తూ అండర్ గ్రౌండ్ అన్ ఫిట్ అయినా ఉద్యోగులకు సర్ఫేస్ కి ట్రాన్స్ఫర్ చేయడం, ఉపరితల గనులలో చలువ పందిళ్లు వేయడం, అడ్రియాల లాంగ్ వాల్ గని 3(ఎ) సీమ్ కు వెళ్లే లైట్ వెహికిల్ వాహనాలకు దారిని ఏర్పాటు చేయడం, సెక్యూరిటీ గార్డులు విధులు నిర్వహించే పోస్టులకు షెల్టర్ ఏర్పాటు చేయడం, బెల్ట్ సైడ్ పని స్థలాలలో లైటింగ్ ఏర్పాటు చేయడం, సెంటినరీ కాలనీ ఉద్యోగుల నివాస గృహాలకు రోజూ నీటి సరఫరా చేయడం, రాంనగర్ వైపు రుద్రమదేవి క్రీడా ప్రాంగణంనకు నిర్మించిన ప్రహారీ గోడ వెంబడి డ్రైనేజీ కాలువ నిర్మించడం లాంటి పదకొండు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా జి.యం.లు మాట్లాడుతూ ఏరియా పరిధిలో ఉన్న సమస్యలను సంబంధిత అధికారుల ద్వారా వివరాలను సేకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. అదేవిధంగా కార్పోరేట్ కార్యాలయ పరిధిలో ఉన్న సమస్యలను సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.

ఈ సమావేశంలో స్ట్రక్చరల్ కమిటీ సభ్యులు జూపాక రాంచందర్, డి.తిరుపతి రావు, ఎస్.విజయ్ రాఘవ, ఇంచార్జ్ ఎస్వోటుజిఎం బి.వి. సత్యనారాయణ, ప్రాజెక్ట్ ఆఫీసర్లు జె.రాజశేఖర్, ప్రవీణ్.వి.ఫాంటింగ్, విభాగాధిపతులు కె.చంద్రశేఖర్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పాలమూరు బిజెపి పార్లమెంట్ కన్వీనర్ పవన్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు





**పద్మ క్రాంతి, ఏప్రిల్ 17, దేవరకద్ర :**

దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో మహబూబ్నగర్ పార్లమెంట్ కన్వీనర్ డోకుర్ పవన్ కుమార్ రెడ్డి, జన్మదిన వేడుకలలో గురువారం పాల్గొని నియోజకవర్గ బిజెపి ఇన్చార్జి కొండ ప్రశాంత్ రెడ్డి, శుభాకాంక్షలు తెలిపి పవన్ కుమార్ రెడ్డి, నివాసంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరంలో పలువు-రు బిజెపి నాయకులు రక్తదానం చేయడం జరిగింది. దేవరకద్ర పట్టణంలో గల ఈశ్వర వీరప్పయ్య స్వామి దేవ-స్థానాన్ని దర్శించుకోవడం జరిగింది. తదుపరి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున శాలువాతో ఘనంగా సన్మానం చేశారు.

ఈ కార్యక్రమంలో వివిధ మండల నాయకులు, పదాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వాహనం ఢీకొని ఒకరికి తీవ్ర గాయాలు..

**పద్మా క్రాంతి, ఏప్రిల్ 17, దేవరకద్ర:**

ఒక గుర్తుతెలియని వాహనం ఢీకొని గుర-్తుతెలియని వ్యక్తికి తీవ్ర గాయాలు అయినా మండల కేంద్రంలో గురువారం ఉదయం అందజా 4:00 గంటల సమయంలో దేవరకద్ర గ్రామ శివారు లోని ఇండియన్ పెట్రోల్ బంక్ సమీపంలో జరిగిందని పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన సంఘటన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. ఎన్ హెచ్ -167 రోడ్డుపై ఒక గుర్తు తెలియని వ్యక్తి అందాజ 40 సంవత్సరాల వయసు కలిగి ఉన్నది. తెలుపు, బ్లూ గీతాలు గల షెట్టు కలిగి, బూడిద రంగు గల నైట్ ప్యాంటు, ధరించి ఉన్నాడు. ఇతనికి ఏదో గుర్తుతెలియని వాహనం ఢీ కొట్టి వెళ్లిపోగా ఇతనికి ఎడమ చేతుకు,తలకు తీవ్ర గాయాలు అయినవి. అ వ్యక్తిని 108 అంబులెన్స్ లో మహబూబ్నగర్ ప్రభుత్వ ఆసుపత్రి కి తీసుకొని వెళ్లి చికిత్స నిమిత్తము చేర్పించడం జరిగినది.అతను ప్రస్తుతం మాట్లాడలేని స్థితిలో ఉన్నాడు. కానీఅతని పేరు శ్రీను అని చెప్తున్నాడు, అతను పేరు ఒకటి మాత్రమే చెప్తున్నాడు ,మిగతా విషయాలు చెప్పడం లేదు అతని యొక్క అడ్రస్ తెలియడం లేదు. కావున పై వ్యక్తి ని ఎవరైనా గుర్తు పట్టినచో దేవరకద్ర ఎస్సై నాగన్నకు, సమాచారం ఇవ్వగలరు. 8712659349కి ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు.



## బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి .



**పద్మక్రాంతి, ఏప్రిల్ 17, దేవరకద్ర :**

2025- 26 విద్యా సంవత్సరంలో జిల్లాలో మొదటి సారిగా బడిబాట కార్యక్రమాన్ని మండల పరిధిలోని నార్లోని కుంట ప్రాథమిక పాఠశాలలో ఏఎంఓ దుంకుడు శ్రీనివాస్, ఆధ్వర్యంలో మండల విద్యాధికారి ,కాంప్లెక్స్ హెడ్మాస్టర్ సమక్షంలో గురువారము ప్రారంభించారు. ఇందులో భాగంగా బడిబాట కరపత్రంను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏఎంఓ మాట్లాడుతూ పాఠశాలలో ఏఐ ఆధారిత విద్యను ప్రవేశపెడుతున్నాం, కావున గ్రామంలోని తల్లిదండ్రులు అందరూ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని సూచించడం జరిగింది. విద్యార్థులతో ఏఐ బోధనకు సంబంధించి తల్లిదండ్రుల ముందు డెమోను చేయించి తల్లిదండ్రులకు ఏఐ బోధన గూర్చి వివరించడం జరిగింది. బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించినందుకు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయ బృందాన్ని ఏ ఎం ఓ ఎంఈఓ , కాంప్లెక్స్ హెచ్ఎం ప్రశంసించడం జరిగింది .ఈ కార్యక్రమంలో ఏ ఎం ఓ దుంకుడు శ్రీనివాస్, ఎంఈఓ బలరాం , కాంప్లెక్స్ హెచ్ఎం రమేష్ , ప్రాథమిక పాఠశాల హెచ్ఎం శంకర్ , ఉపాధ్యాయులు రఘువర్ధన్ రెడ్డి, నోమేశ్వర్ రెడ్డి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లపై ధాన్యం ఆరబోయద్దూ



**పాపన్నపేట. ఏప్రిల్. 17 (పద్మక్రాంతి)**

మండలంలో రైతులు రోడ్లపై ధాన్యం ఆరబోసి ప్రమాదాలకు కారణమైతే చర్యలు తప్పవని ఎస్సై శ్రీనివాస్ గౌడ్ అన్నారు.గురువారం ఆయన మిన్ పూర్, య-ూసుఫ్ పేట శివార్ల వద్ద ధాన్యం ఆరబోసిన రైతులతో మాట్లాడుతూ...రైతులు తమ ధాన్యాన్ని రోడ్లపై ఆరబోయడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు.రాత్రివేళ ధాన్యం కుప్పలపై నల్లని టార్పాలిన్ కప్పి ఉంచడం వల్ల అవి వాహనదారులకు కనిపించక పెద్ద ప్రమాదాలు జరిగే ఆస్కారం ఉందన్నారు.వాహనదారులకు ఇబ్బందులు లేకుండా వేరే చోట ధాన్యం ఆరబో-సుకోవాలన్నారు.ధాన్యం కుప్పల వద్ద ప్రమాదాలు జరిగితే చర్యలు తప్పవన్నారు.రైతులు సహకరించాలని సూచించారు.పోలీసు సిబ్బంది, తదితరులున్నారు.

## మైనర్ బాలికను మోసం చేసిన నిందితునికి పదేళ్ళ కఠిన కారాగార శిక్ష.

**పద్మక్రాంతి, ఏప్రిల్ 17, రంగారెడ్డి జిల్లా (ఆదిభట్ల):**



ఆదిబట్ల స్టేషన్ పరిధిలో ఒక మైనర్ బాలికను ప్రేమ పేరుతో మోసం చేసి వివాహం చేసుకుని, లైంగిక దాడికి పాల్పడిన నిందితుడికి పోక్సో చట్టం ప్రకారం కోర్టు పదేళ్ళ కఠిన కారాగార శిక్ష విధించింది. ఆదిబట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక వ్యక్తి భవన నిర్మాణ కార్మికుడిగా పని చేస్తున్న ఇంటికి చెందిన ఒక మైనర్ బాలికతో పరిచయం పెంచుకుని, ప్రేమ పేరుతో అపహరించి, వివాహం చేసుకుని మాయమాటలతో లైంగిక దాడికి పాల్పడిన సంఘటన క్రైం నెంబర్ 103/2018 కేసులో నిందితుడు రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని పటేల్‌గూడ వాసి జంగం నరేందర్ (20) తండ్రి జంగం లక్ష్మీ నారాయణ దోషిగా నిర్ధారించడం జరిగింది. ఆదిబట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ఈ కేసులో యూ/ఎస్ 366(ఎ), 376(ఐ) ఐపీసీ సెక్షన్ 3(ఎ) ఆర్ /డబ్ల్యు 4, 16 ఆర్ /డబ్ల్యు 17, ఆఫ్ పోక్సో చట్టం, ఆదిబట్ల స్టేషన్ సెక్షన్ నెంబర్ 967/2018, అత్యాచారం, పోక్సో చట్టం ప్రకారం ఎల్.బి.నగర్‌లోని రంగారెడ్డి జిల్లా ఫాస్ట్ ట్రాక్ ప్రత్యేక న్యాయమూర్తి గురువారంన నిందితుడిని దోషిగా నిర్ధారించారు. ఈ కేసులో నిందితుడికి పదేళ్ళ కఠిన కారాగార శిక్ష, రూ.30,000 జరిమానా విధించబడింది. బాధితురాలికి రూ.4,00,000 పరిహారం అందించబడింది. ఈ కేసులో అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్లు సునీత, డి.రఘు వాదనలు వినిపించారు.

## వెంకటాయపల్లిలో ఫిల్టర్ ఇసుక డంపుల నిల్వలు స్వాధీనం..



**పద్మ క్రాంతి, ఏప్రిల్ 17, దేవరకద్ర :**



మండల పరిధిలోని వెంకటాయపల్లి శివారులో కొందరు వ్యక్తులు అక్రమంగా ఫిల్టర్ ఇసుకను తయా-రుచేసి పెద్ద మొత్తంలో అక్కడక్కడ డంపులు ఏర్పాటు చేయడంతో ఈ విషయం తెలుసుకున్న జిల్లా మైనింగ్ అధికారులు, రెవెన్యూ అధికారులు, గురువారం ఆ ప్రాంతానికి వెళ్లి ఇసుక డంపులను స్వా-ధీనం చేసుకొని ధ్వసం చేయడం జరిగిందని తహసిల్దార్ కృష్ణయ్య , ఆర్ ఐ శరత్ నాయక్, తెలిపారు. ఫిల్టర్ ఇసుకకోసం వాడుతున్న పైపులను కూడా అక్కడి నుంచి తొలగించడం జరిగిందని వారు తెలిపారు.

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
(వాస్తవాలు వెలుగులోకి) తెలుగు దినపత్రిక

హైదరాబాద్ ఈడి కార్యాలయం ముందు

# కాంగ్రెస్ "ధర్నా"

- కేంద్ర ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా ఖండించిన కాంగ్రెస్ శ్రేణులు
- ధర్నాలో పాల్గొన్న రాపోలు రాములు





**మేడిపల్లి,పద్మక్రాంతి:**

నేషనల్ హెరాల్డ్ కేసులో రాహుల్ గాంధీ,సోనియాగాంధీ ల పేర్లను చార్జిషీట్లో చేర్చడాన్ని తీవ్రంగా ఖండిస్తూ కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ తెలంగాణ టిపిసిసి అధ్యక్షుడు మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో హైదరాబాదులోని ఈడి ఆఫీస్ ముందు నిరసన ధర్నా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ రాపోలు రాములు,ఇతర రాష్ట్ర నాయకులు,ప్రజాప్రతినిధులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ రాపోలు రాములు మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని,రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ను అవమానపరిచే విధంగా బిజెపి ప్రభుత్వం కుట్రలు చేస్తున్న నేపథ్యంలో రాహుల్ గాంధీ బీజేపీ కుట్రలను తిప్పికొడుతూ పోరాడుతున్నాడని,నేడు కేంద్ర ప్రభుత్వం కక్షపూరితంగా రాహుల్ గాంధీ,సోనియా గాంధీ లపై ఈడీ కేసులు బనాయిస్తున్నారని,మోడీ ప్రభుత్వంపై రాపోలు రాములు ఫైర్ అయ్యారు.

## గోదాం ప్రారంభోత్సవానికి ఆహ్వానం పలికిన పిఎసిఎస్ చైర్మన్.



**పద్మక్రాంతి, ఏప్రిల్ 17, మహబూబ్ నగర్ బ్యూరో:**

మిడ్జిల్ మండల కేంద్రంలోని కోఆపరేటివ్ బ్యాంక్ గోదాములను ఈనెల 24 న ప్రారంభోత్సవానికి మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణను హాజరు కావాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి, కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ కూచూరు శ్రీనివాస్ రెడ్డి కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ భీమయ్య పాల్గొన్నారు.

## మల్లాపూర్ లో "గంజాయి" అమ్ముతున్న వ్యక్తి అరెస్ట్


### 1.227 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్న ఉప్పల్ ఎక్సైజ్ పోలీసులు



**ఉప్పల్,పద్మక్రాంతి:**

ఉప్పల్ పరిసర ప్రాంతలో అక్రమంగా ఎండు గంజాయి అమ్మకాలు జరుపుతున్నారనే సమాచారం మేరకు ఉప్పల్ డిపి ఈ ఓ మల్కాజ్గిరి సూచనల మేరకు ఏఎస్ మల్కాజ్గిరి పర్యవేక్షణలో ఉప్పల్ ఎస్ హెచ్ ఓ సిబ్బంది మల్లాపూర్ శివాలయం వెనకాల ఎండు గంజాయిని విక్రయిస్తున్న బొల్లారం కి చెందిన సతీష్ కుమార్ ను అదుపులోకి తీసుకున్నారు.అతని నుండి సుమారు1.227 కిలోల గంజాయి స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు.అనంతరం నిందితుడిని విచారణ చేయగా అతను ఒరిస్సా బార్డర్ నుండి ఎండు గంజాయిని కొనుగోలు చేసినట్లు అంగీకరించాడు. దానిని అవసరమైన వారికి ఎక్కువ ధరకు విక్రయించి లాభం పొందుతున్నట్టు పోలీసులు తెలిపారు.కేసులో ఓంకార్,ఎక్సైజ్ ఇన్స్పెక్టర్,శ్రీనివాసులు,ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్,ఉప్పల్ ఎక్సైజ్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# సోనియా, రాహుల్ ను రాజకీయంగా దెబ్బతీసేందుకు కుట్ర



**పద్మక్రాంతి, ఏప్రిల్ 17,( సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ):**

దేశ ప్రజలకోసం త్యాగాలు చేసిన సోనియా గాంధీ, రాహుల్ గాంధీ లను రాజకీయంగా దెబ్బతీసేందుకు కేసు పెట్టి ఇబ్బంది పెట్టాలని మోడీ, అమిత్ షా లు కుట్రలు పన్నుతున్నారని టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి ఆరోపించారు. గురువారం సంగారెడ్డి పట్టణంలోని కొత్త పోస్ట్ ఆఫీస్ ఎదురుగా నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా, రాహుల్ గాంధీ పేర్లను ఈడీ చార్జి షీటులో చేర్చడాన్ని వ్యతిరేకిస్తూ ఆయన ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ రాహుల్ గాంధీకి ఉన్న క్షమించే గుణం ఎవరికీ లేదని, మోడీ, అమిత్ షా లది కుట్ర గుణమని మండిపడ్డారు. ఒకవేళ పాము కాటు వేయడానికి వస్తే దాన్ని సముదాయించి అడవిలోకి వదిలే గుణం రాహుల్ గాంధీకి ఉన్నదని తెలిపారు. అదే నరేంద్ర మోడీ, అమిత్ షాలు అయితే పామును పట్టుకొని కొట్టి చంపుతారని అన్నారు. బీజేపీని అధికారంలోకి తెచ్చిన అద్వానీని ఎందుకు ప్రధానమంత్రి చేయలేదని ఆర్ఎస్ఎస్, బిజెపి నాయకులను ఆయన ఈ సందర్భంగా ప్రశ్నించారు. తమ నాయకులు సోనియాగాంధీ, రాహుల్ గాంధీలు మన్మోహన్ సింగ్ ను పది సంవత్సరాలు ప్రధానమంత్రిని చేసిన ఘనత వారికి దక్కిందన్నారు. ఈ చర్యలతో బిజెపి నాయకుల వైఖరి చూస్తుంటే నక్కకి నాగలోకానికి ఉన్న తేడా తెలుస్తుంది అన్నారు. నెహ్రూ పుట్టిన, పెరిగిన ఇళ్లను చూపిస్తూ జగ్గారెడ్డి ఫైర్ అయ్యారు. నేషనల్ హెరాల్డ్ విషయంలో బీజేపీ నేతలు చేస- ్తున్న అరోపణలకు తాను ఒకటే సమాధానం చెబుతున్నానని, రాహుల్ గాంధీ ముత్తాత మోతీ లాల్ నెహ్రూ ఇంటి దర్వాజాలు, కిటికీలు, స్తంభాల విలువ చేయవు మీరు చేసిన అవినీతి ఆరోపణలు అని అన్నారు. నేషనల్ హెరాల్డ్ పెట్టినప్పుడు మోడీ, అమిత్ షాలు అప్పటికి పుట్టలేదని, స్వాతంత్ర ఉద్యమంలో బిజెపి నేతల పాత్ర ఏంటని ప్రశ్నించారు. స్వాతంత్ర సమరాన్ని ఉధృతం చేసేందుకు, ప్రజలను ఉద్యమానికి సమాయత్తం చేసేందుకు పుట్టిన పేపరే నేషనల్ హెరాల్డ్ అని గుర్తు చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అనంత కిషన్, జార్జ్, జూలకంటి ఆంజనేయులు, సంతోష్, కిరణ్, మహేష్, శ్రీకాంత్ ఇతర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంగన్ వాడి సెంటర్లను సందర్శించిన కేంద్ర ప్రభుత్వ అధికారులు.

## అంగన్ వాడి పిల్లల చాకచక్యానికి మెచ్చుకున్న కేంద్ర ప్రభుత్వ బృందం.





**మహేశ్వరం, ఏప్రిల్ 17,(పద్మక్రాంతి ప్రతినిధి):**

మహేశ్వరం ఐసీడీఎస్ ప్రాజెక్టు లోని తుక్కుగూడ సెక్టార్ పరిధిలో గల తుక్కుగూడ-1, తుక్కుగూడ 3 అంగన్వాడి కేంద్రాలను భారత కేంద్ర ప్రభుత్వ అధికారులు సందర్శించారు.

ఈ సందర్శనకు కేంద్ర ప్రభుత్వం నుంచి డిల్లి కేంద్ర మహిళ అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ సంయుక్త కార్యదర్శి డా. పీతం ఐఏఎస్. కేంద్ర మహిళ అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరి యశ్వంత్, ఐఏఎస్ అనిత రామచంద్రన్ ఆకస్మికంగా సందర్శించారు. వారు పిల్లలతో ప్రీస్కూల్ కార్యక్రమాలు చేయించటం జరిగింది. పిల్లలతో చెట్టు మీద కాకమ్మ పాట, స్వీటెస్ట్ సండే పాటలు పాడించటం జరిగింది. ప్రతి పిల్లవాని వ్యక్తిగత వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇంగ్లిష్ అక్షరమాలలోని అక్షరాలు, శరీర భాగాలు చెప్పించటం జరిగింది. పిల్లల యొక్క పెరుగుదల పర్యవేక్షణ కార్డు, పిల్లల అభివృద్ధి కార్డులోని ప్రతి విషయమును పరిశీలించారు. పిల్లల యొక్క ప్రొఫైల్ సంచులను, వారు చేసిన కలరింగ్స్, ఇసుకలో చేసిన ఆక్టివిట్స్ పరిశీలించారు. ప్రభుత్వం సప్లై చేసిన ప్రీస్కూల్ కిట్, కథల పుస్తకాలు పరిశీలించారు. ప్రీస్కూల్ ప్రియదర్శిని (సిలబస్ పుస్తకము) ఏప్రిల్ నెల సిలబస్ ను వారు పరిశీలించారు. పిల్లల యొక్క మేధో వికాసానికి సంబంధించిన ప్రశ్నలు అడగటం తో వారు సంతృప్తి చెందారు. పిల్లలు ఉత్సహంలో అన్ని చాకచక్యం చూసి పిల్లలను అభినందించారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న వారిలో మహేశ్వరం ఐసీడీఎస్ సిడిపిఓ శాంతిశ్రీ, అంగన్వాడి కేంద్రాలకు భారత ప్రభుత్వం చేపడుతున్న అప్ గ్రేడ్స్ యూనిఫామ్స్, ప్రీస్కూల్ టేబుల్స్, బుక్ షెల్స్, అంగన్వాడి పేరు బోర్డులు, ప్రీస్కూల్ కిట్స్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా సంక్షేమ అధికారి అక్కేశ్వర్ రావు, సీడీపీవో లు శ్వేత, షబానా, హెచ్ఓడీ అధికారులు సునీత, రవి నాయక్, హర్షిత, సుపర్వైసర్స్ విద్యావతి, ఇందిర తదితరులు పాల్గొన్నారు.



## "లక్డారం"లో"మా ఇంటి"

# దొంగల మట్టి వ్యాపారం.

## ఆ క్రషర్ ఉద్యోగుల ఓ, బీ అక్రమ మట్టి వ్యాపారం.

## చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న మైనింగ్ ఆర్, ఐ.

**పటాన్చెరు, ఏప్రిల్ 17 (ప్రజా ప్రతిభ):**

సంగారెడ్డి జిల్లా పటాన్చెరు మండలం లక్డారం గ్రామ పరిధి లోని ఓ క్రషర్ కు చెందిన క్వారీ లో అదే క్రషర్ కు చెందిన కొందరు ఉద్యోగులు గుట్టుచప్పుడు కాకుండా ఓ, బీ మట్టిని అమ్ముకొని వాల్టా చట్టానికి తూట్లు పొడుస్తున్నారు. ఇది ఈ ప్రాంతంలో బహిరంగ రహస్యం. ఈ వ్యవహారం మైనింగ్ ఆర్, ఐ దృష్టిలో ఉన్నా ఆయన స్పందించకపోవడం వెనుక ఉన్న మతలబు ఏమిటో.? అర్థం కాదు. ఈ రకంగా క్వారీల వద్ద ఓ, బి మట్టిని అమ్ముకొని మైనింగ్ నిబంధనలకు తూట్లు పొడుస్తుంటే ఆయా క్రషర్ల యా- జమాన్యాలు మౌనంగా ఎందుకు ఉ ంటుందన్నాయి.? ఇదే విధంగా ఇంతకుముందు క్వారీల వద్ద ఓ, బి మట్టి ని నిబంధనలకు విరుద్ధంగా తరలించడంతో ఆ క్వారీలను మూసివేయకుండా వదిలేయడంతో ఈమధ్య, గతంలో కొందరు స్థానికులు ఆ క్వారీ గుంటల్లో పడి మృత్యువాత పడిన సంఘటనలు ఉన్నాయి. ఇవన్నీ అధికారుల దృష్టిలో ఉన్నా జరుగుతున్న ఓ, బీ మట్టి దోపిడీని మాత్రం అడ్డుకోవడానికి ముందుకు రారు. ఈ విషయమై పలుమార్లు మైనింగ్ ఆర్, ఐ దృష్టికి తీసుకెళ్లినా ఆయన చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారు అన్న ఆరోపణలు ఉన్నాయి. కాగా ఆ క్రషర్, క్వారీల్లో విధులు నిర్వహిస్తున్న సంబంధిత సిబ్బంది ఓ, బి మట్టి దోపిడీ ని సదరు క్వారీ యాజమాన్యం ఎందుకు మౌనంగా చూస్తూ ఊరుకుంటుందో ఆ యా- జమాన్యానికే ఎరుక. ఈ అక్రమ ఓ, బి మట్టి వ్యాపారం కొన్ని నెలలుగా దర్జాగా సాగతూ పెద్ద ఎత్తున సంపాదిస్తున్నారు అన్న ఆరోపణలు ఉ న్నాయి.

**జాడ లేని మైనింగ్ ఆర్, ఐ**

పటాన్చెరు మండలం లక్డారం గ్రామ పరిధిలోని కొన్ని క్రషర్లు, క్వారీల్లో జరుగుతున్న అక్రమాలపై ఎన్ని ఫిర్యాదులు చేసినా కనీస స్పందన లేకుండా వ్యవహరిస్తున్నారని మైనింగ్ ఆర్, ఐ పై ఈ ప్రాంతంలో బహిరంగ ఆరోపణలు ఉన్నాయి. ఏదైనా సమస్యపై ఆయనకు చరవాణిలో సమాచారం ఇద్దామంటే కనీసం స్పందించరని స్థానికులు కొందరు ఆయన తీరుపై ఆరోపిస్తున్నారు. దొంగ ఓ, బి మట్టి తంద వ్యవహారంపై ఎన్నిసార్లు ఫోన్ చేసినా సమాధానం ఇవ్వరని వారు ఆరోపిస్తున్నారు. ఒకవేళ మైనింగ్ ఆర్, ఐ సమయానికి స్పందిస్తే ఈ "ఇంటి దొంగలు" ఓ, బి మట్టిని దర్జాగా అమ్ముకుంటూరా.? అంటూ ప్రశ్న ఉత్పన్నం అవుతుంది. ఇకనైనా మైనింగ్ శాఖ అధికారులు స్పందించి ఓ, బి మట్టిని అక్రమంగా తరలించే వారిపై మైనింగ్ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటే "ఇంటి దొంగల" భరతం పట్టినట్లు అవుతుందని స్థానిక ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# భూ భారతితో భూ సమస్యలకు పరిష్కారం.

## ధరణి వల్ల రెవెన్యూ శాఖలో చిక్కులు. జడ్చర్ల భూభారతి అవగాహన సదస్సు.

## జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి.



**పద్మక్రాంతి, ఏప్రిల్ 17, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో/ మిడ్జిల్:**




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న భూభారతి పోర్టల్ ద్వారా రాష్ట్రంలోని భూ సమస్యలన్నీ పరిష్కారం అవుతాయని జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం జడ్చర్ల కేంద్రంలో నిర్వహించిన భూభారతి అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు... ప్రజా పాలనలో ప్రజల సమస్యలన్నీ పరిష్కారం అవుతాయనే దానికి భూభారతి ముఖ్య ఉదాహరణ అని వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ పరిపాలనలో ధరణి పోర్టల్ ద్వారా రెవెన్యూ శాఖలో అనేక చిక్కులు ఏర్పడ్డాయని విమర్శించారు. అధికారులు భూ సమస్యలను పరిష్కరించడంలో ధరణి పోర్టల్ ద్వారా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న సందర్భాలు ఉన్నాయన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో ధరణి పోర్టల్ తీసుకొచ్చి రెవెన్యూ శాఖకు ప్రజలకు మధ్య సంబంధాలు లేకుండా చేశారని తెలిపారు. ప్రతిరోజు హైదరాబాద్ లోని నా నివాసానికి ఎంతోమంది భూ సమస్యలపై వస్తుంటారని అనిరుధ్ రెడ్డి గుర్తు చేశారు. ప్రజలు ఇచ్చిన భూ ఫిర్యాదులన్నిటిని ఎప్పటికప్పుడు జిల్లా కలెక్టర్ కి పంపించి వాటిని పరిశీలన చేయాలని కోరానని పేర్కొన్నారు. ప్రజా ప్రతినిధులుగా ఉన్న మా యొక్క భూ సమస్యలే పరిష్కారం కావడం లేదనీ, పేద ప్రజల భూ సమస్యలు ఎలా పరిష్కారం అవుతాయని ఆయన వివరించారు.నేను కూడా భూభారతిలో నా యొక్క భూ సమస్యలపై దరఖాస్తు చేసుకుంటానని అనిరుధ్ రెడ్డి వెల్లడించారు. భూభారతిపై నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి అధికారులతో కలిసి వెళ్లి అవగాహన సదస్సులు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, నియోజకవర్గ , కాంగ్రెస్ సీనియర్ నాయకులు, జిల్లా నాయకులు, వివిధ మండల కాంగ్రెస్ మండల అధ్యక్షులు, రైతులు, కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

పద్మక్రాంతి
RNI No : TELTEL/2022/85167
(వాస్తవాలు వెలుగులోకి)
తెలుగు దినపత్రిక

# బిల్లు ప్రభుత్వానికి త్రిల్లు సార్ గారికి

- ఇరిగేషన్ ఆఫీసా లేక చార్జింగ్ స్టేషనా...?
- ప్రభుత్వ కార్యాలయాలు కాస్త చార్జింగ్ స్టేషన్ లా మారిపోతున్నాయా?
- ప్రభుత్వ కార్యాలయాలను చార్జింగ్ స్టేషన్లుగా మార్చేసిన ఇరిగేషన్ అధికారులు
- దర్జాగా విద్యుత్ చౌర్యం చేస్తూ దొరికిపోయిన షాద్ నగర్ నీటిపారుదల శాఖ అధికారి
- షాద్ నగర్ పట్టణంలో ఇరిగేషన్ అధికారుల రూటే సపరేటు



**షాద్ నగర్, 17 ఏప్రిల్ ( పద్మక్రాంతి ప్రతినిధి ):**

రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని నీటి పారుదల శాఖ కార్యాలయంను ఈవీ కారులకు చార్జింగ్ స్టేషన్ అడ్డాగా తయారు చేశారు. అధికారులు దర్జాగా కార్లలో ఇంటి నుండి బయలుదేరి వచ్చి ఎంచక్కా ఆఫీస్ కార్యాలయంలో విద్యుత్ చౌర్యం చేస్తున్నారు. ఈ మధ్యకాలంలో విద్యుత్ కార్ల వాడకం అధికమైన నేపథ్యంలో ఇంటి దగ్గర చార్జింగ్ పెడితే వందలు దాటి వేలల్లో బిల్లు తడిచి మోపడౌతుందన్న కారణంతో చూసేవారెవరు అడిగే వారెవరు అనే ధీమాతో ఎంచక్కా కార్యాలయంలోనే చార్జింగ్ స్టేషన్ గా ఏర్పాటు చేసుకున్నారు. పేదవారికి 200 యూనిట్లు దాటిందంటే చాలు దాదాపు 1500 రూపాయల తగ్గకుండా బిల్లులు వేస్తున్న విద్యుత్ శాఖ మరి ఇలా విద్యుత్తు చౌర్యం చేస్తున్న అధికార కార్యాలయాలపై ఎందుకు ఉదాసనీయంగా వ్యవహరిస్తున్నారు. దర్జాగా విద్యుత్ చౌర్యం చేస్తున్న ఇరిగేషన్ అధికారులపై విద్యుత్ శాఖ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే.

చార్జింగ్ స్టేషన్ అడ్డాగా మారిన నీటిపారుదల శాఖ అధికారులను ప్రశ్నించేదెవరు చర్యలు తీసుకునేది ఎవరో చూడాల్సిందే.

# ఉప్పల్ డిపోలో ఘనంగా "అంబేద్కర్ జయంతి" ఉత్సవాలు





- ముఖ్యఅతిథిగా పాల్గొన్న డాక్టర్ రాపోలు రాములు
- బి.ఆర్ అంబేద్కర్,జ్యోతిరావు పూలే, బాబు జగ్జీవన్ రామ్,కొమురం భీమ్
- చిత్రపటాలకు పుష్పాంజలి

**మేడిపల్లి,పద్మక్రాంతి:**

ఉప్పల్ డిపోఎస్సీ,ఎస్టీ,వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాలను ఉప్పల్ డిపో ఆవరణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ సంఘాల గౌరవ అధ్యక్షుడు,కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ రాపోలు రాములు, ఉప్పల్ డిపో డిఎం శ్రీనివాస్,ఓఎస్ శ్రీనివాస్ తదితరులు పాల్గొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్,జ్యోతిరావు పూలే, బాబు జగ్జీవన్ రామ్,కొమురం భీమ్ చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు ముఖ్య అతిథులు మాట్లాడుతూ అంబేద్కర్,పూలే లాంటి మహనీయుల కృషి ఫలితంగానే,నేడు మనకు స్వేచ్ఛ, సమానత్వం,ఓటు హక్కు రిజర్వేషన్లు,లభించాయని ఆ మహనీయుల ఆశయాల కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. అదేవిధంగా ఉప్పల్ డిపో ఆవరణంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని వచ్చే ఏడాదిలో విగ్రహ నిర్మాణం పూర్తి కావాలని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ ఫెడరేషన్ వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,ఫెడరేషన్ అధ్యక్షుడు అబ్రహం లింకన్, ప్రధాన సలహాదారుడు వెంకట్రావు,ఉప్పల్ డిపో అధ్యక్షుడు వి కే స్వామి, ప్రధాన కార్యదర్శి గిరి నాయక్, ట్రెజరీ విజయకృష్ణ,రాంగోపాల్ వెల్ఫేర్ బోర్డు శ్రీధర్ రేణుక, సంఘం సభ్యులు రమేష్,ఎల్లమయ్య, నరసింహ,బండారి స్వామి,గ్యారేజ్ సెక్రెటరీ ఎల్లయ్య,వీర,పలువురు ఫెడరేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గాలివానకు నేల కొరిగిన చెట్లు. ఇబ్బందులు ఎదుర్కున్న వాహనదారులు.





**వికారాబాద్, ఏప్రిల్ 17, పద్మక్రాంతి:**

గాలి వాన బీభత్సం సృష్టించింది. దీంతో బంటారం మండలంలోని సల్బత్తాపూర్ సమీప గేటుకు వెళ్లే దారిలో రెండు చెట్లు రోడ్డుకు అడ్డంగా పడడంతో ప్రయాణికులకు, వాహనదారులకు ఇబ్బందిగా మారింది.

ఆ రెండు చెట్లను అటుగా వెళుతున్న జెసిబి ఆచెట్లను తొలగించడంతో రహదారి పై సమస్య పరిష్కారమయ్యింది... అదేవిధంగా ఒగ్లాపూర్ గేటు దగ్గర భారీ తుమ్మ చెట్టు రోడ్డుకు అడ్డంగా పడడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారింది.

## ఎంబిబిఎస్ లో ఉత్తమ ఫలితాలు సాధించిన రాహుల్.



**పద్మక్రాంతి, ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో:**

ఎంబిబిఎస్ లో ఉత్తమ ఫలితాలు సాధించిన మిడ్జిల్ మండల మాజీ సర్పంచ్ బరిగేల శారదా, వెంకటయ్య కుమారుడు బరిగేల రాహుల్ కు గ్రామస్తులు, యువకులు శుభాకాంక్షలు తెలిపారు. కష్టపడి నాలుగు సంవత్సరాలు చదువుకుని ఉత్తమ ఫలితాలు సాధించడం గర్వంగా ఉందని తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సంబరంలో మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రమాదానికి గురైన కుటుంబానికి చేయూత.

### మానవత్వం చాటుకున్న మహేశ్వరం సీఐ వెంకటేశ్వర్లు.



**మహేశ్వరం, ఏప్రిల్ 17, (పద్మక్రాంతి ప్రతినిధి):**

మహేశ్వరం మండలంలోని మన్నాన్పల్లి గ్రామానికి చెందిన బైరమోని శేఖర్, లక్ష్మమ్మ భార్యాభర్తలకు డిసెంబర్ 13న శంషాబాద్ మండలంలోని గొల్లపల్లి దగ్గర రోడ్డు ప్రమాదం లో భార్యాభర్తల ఇద్దరికీ కాళ్లు విరగడంతో కుటుంబం గడవడానికి చాలా ఇబ్బందిగా మారింది. వారికున్న ముగ్గురు కుమారులు పని చూసుకోవడానికి స్థానికంగా దుకాణాలలో పనులు వెతుక్కుంటున్న సమయంలో దుకాదారులు నమ్మకపోవడంతో వారికి పనులు దొరకడం శాపంగా మారింది. షాపు యజమానులు పోలీస్ స్టేషన్ లో పోలీసులు చెబితే పెట్టుకుంటామని వారు చెప్పటంతో ఇద్దరు పిల్లలు మహేశ్వరం సిఐ వెంకటేశ్వర్లు ను కలిశారు. దీంతో వెంటనే సిఐ, ఎస్సై మధుసూదన్ లు మానవత దృక్పథంతో స్పందించి వాళ్లు నివాసముంటున్న మనసాన్పల్లి ఇంటికి వెళ్లి వారిని పరామర్శించి బియ్యము, సంచులు, పదివేల రూపాయలు అందజేశారు.

అదేవిధంగా వారి పిల్లలకి పనికి పంపించవద్దని చెప్పారు. నేటి బాలలే రేపటి భావి భారత పౌరులు, పిల్లలు గొప్పగా చదువుకోవాలని, వారికి చదువుకోవడానికి సహకరిస్తామని సిఐ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బి.దత్తు నాయక్, నేనావత్ రాజు నాయక్, డి. శివకుమార్, నరసింహ యాదవ్, మర్యాద రాఘవేందర్ రెడ్డి, రవినాయక్, పాల్గొన్నారు. సిఐ చేసిన మానవత్వానికి గ్రామస్తులు, మండల ప్రజలు అభినందించారు.



## సీడ్ ప్రాసెసింగ్ యూనిట్లపై ఆకస్మిక తనిఖీలు.

### దేవరకద్ర ఎడి యశ్వంత్ రావు,



**పద్మక్రాంతి, ఏప్రిల్ 17, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో / మిడ్జిల్ :**

మహబూబ్ నగర్ జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ వెంకటేష్, సీసీస్ ఇన్స్పెక్టర్ రత్నం, స్పెషల్ బ్రాంచ్ సబ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారి మురళీధర్ లతో కూడిన ప్రత్యేక బృందం భూత్పూర్ మండల పరిధిలోని సీడ్ ప్రాసెసింగ్ యూనిట్లపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పోతులమడుగు లలోని మా అగ్రి బయోటెక్ సీడ్ ప్రాసెసింగ్ యూనిట్, సాయి తేజ సీడ్ ప్రాసెసింగ్ యూనిట్, భూత్పూర్ లలో సికోస్ప్ సీడ్ ప్రాసెసింగ్ యూనిట్, సుదివ్య సీడ్ ప్రాసెసింగ్ యూనిట్, ఆద్యా సీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్, లను తనిఖీ చేశారు..ఈ సందర్భంగా అసిస్టెంట్ డైరెక్టర్ యశ్వంత్ రావు మాట్లాడుతూ.. "రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించడంలో ఎలాంటి అలసత్వంచోటు చేసుకోరాదన్నారు. అక్రమంగా నిబంధనలకు విరుద్ధంగా సీడ్ ప్రాసెసింగ్ జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. విత్తన శుద్ధి, ప్యాకింగ్, గోదాముల నిర్వహణ వంటి అంశాల్లో పూర్తి సమీక్ష జరిపామని తెలిపారు.

## ఇన్సూరెన్స్ డబ్బులు అందజేత






తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్

**రెబ్బెన,ఏప్రిల్ 17, (పద్మక్రాంతి):**

రెబ్బెన మండలంలోని గోలేటి కి చెందిన వరదల సింధుజ 2023 లో పీఎం ఈ జి పి కింద డైరీ యూనిట్ ఏర్పాటు చేసింది. యెస్ బి ఐ జనరల్ ద్వారా పశువుల బీమా చేపించారు. ప్రమాదవశాత్తు ఒక బర్రె మరణిచినది. బర్రె కు ఇన్సూరెన్స్ ఉన్నందున ఒక లక్ష రూపాయలు ఇన్సూరెన్స్ క్లెయిమ్ అయ్యాయి. ఈ డబ్బులని తెలంగాణ బ్యాంక్ మేనేజర్ మిర్జ్ జాకీహుల్లా బెగ్ వల్ల కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భం గా మేనేజర్ మాట్లాడుతూ పశువుల బీమా యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు. పాల ఉత్పత్తి దారులు తమ పశువులకు బీమా చేపించడం వలన పశువుల యొక్క మరణం వలన వచ్చే నష్టం ని తగ్గించుకోగలుగుతారు. అలాగే వివిధ రకాల ఇన్సూరెన్స్ ల గురించి వివరించారు. బ్యాంకు ఖాతాలు, ఇన్సూరెన్స్ ల మూలంగా కలిగే ప్రయోజనాలపై ప్రజలకు అవ గాహన కల్పించారు. తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో పీఎం సూర్య గర్ సోలార్ రూఫ్ టాప్ పై రుణం సబ్సిడీపై కలదు అన్నారు . ఈ కార్యక్రమంలో ఫిల్డ్ అఫిసర్ శ్రవణ్,క్యాష్ ఇయర్ వినయ్ కుమార్ మేనేజర్ లు పాల్గొన్నారు.

## నంది వనపర్తిలో ఆయుర్వేద వైద్య శిబిరం




**పద్మక్రాంతి, ఏప్రిల్ 17 ( యాచారం):**

మండల పరిధిలోని నంది వనపర్తి గ్రామంలో జిల్లా ఆయుర్వేద వైద్యురాలు ఇందిరా ఆధ్వర్యంలో గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. రోగులకు రక్త పరీక్షలు ఉచితంగా నిర్వహించారు.

వాతం ,మోకాళ్ల నొప్పులు , చర్మ వ్యాధులు ,స్త్రీ వ్యాధులకు సంబంధించిన మందులు పంపిణీ చేశారు. దాదాపు 120 మంది రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ..ప్రతి నెల రెండో గురువారం ,నాలుగో గురువారం నంది వనపర్తి లో వైద్య శిబిరం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి శ్రీనివాస్, సిబ్బంది డి .రాములు,సాయమ్మ, ఆశా వర్కర్లు అలివేలు, ప్రమీల ,సైదమ్మ , కారోబార్ మహేందర్, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు ,తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ గ్రూప్-1నియామకాలకు బ్రేక్

### పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ఆదేశించిన హైకోర్ట్

**హైదరాబాద్,ఏప్రిల్17(పద్మక్రాంతి):**




తెలంగాణ ఏర్పాటు అనంతరం తొలిసారి జరిగిన గ్రూప్-1 నియామక పక్రియకు బ్రేక్ పడింది. గ్రూప్-1 నియామక పక్రియను ఆపాలని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. కోర్టులో విచారణ పూర్తి అయ్యే వరకు ఎంపిక అయిన అభ్యర్థులకు నియామక పత్రాలు ఇవ్వొద్దని ఆదేశించింది. అయితే.. అభ్యర్థుల సర్టిఫికేట్ల వెరికేషన్ మాత్రం కొనసాగించవచ్చని హైకోర్టు తెలిపింది. కాగా, గ్రూప్ 1 పరీక్షల్లో అవకతవకలు జరిగినట్లు- తెలంగాణ హైకోర్టులో దాదాపు 20 పిటిషన్లు దాఖలు అయ్యాయి. ఈ పిటిషన్లపై గురువారం హైకోర్టు విచారణ చేపట్టింది. కేసు విచారణ పూర్తి అయ్యే వరకు ఎంపి-కై-న అభ్యర్థులకు నియామక పత్రాలు ఇవ్వొద్దని టీ-జీపీఎస్సీని ఆదేశించింది. దీంతో గ్రూప్ 1కు ఎంపికైన అభ్యర్థుల్లో ఆందోళన నెలకొంది. ఇదిలావుంటే గ్రూప్ పరీక్షల్లో అవకతవకలు జరిగాయని బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశికం రెడ్డి ఆరోపించారు. దీనిపై సిబిఐ విచారణ జరగాలని డిమాండ్ చేశారు. ఒకే సెంటర్‌లో పరీక్షలు రాసిన వారంతా పాస్ కావడం, సెలెక్ట్ కావడంపై ఆయన అనుమానాలు వ్యక్తం చేశారు.

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
తెలుగు దినపత్రిక

# భూ సమస్యల పరిష్కారం కోసమే భూ భారతి చట్టం.




- షాద్ నగర్ శాసన సభ్యులు వీర్లపల్లి శంకర్.
- కేశంపేట్ లో బి. ఎస్. వై గార్డెన్స్లో భూ భారతి చట్టంపై రైతులకు అవగాహన సదస్సులు.

రంగారెడ్డి జిల్లా, ఏప్రిల్ 17, (పద్మక్రాంతి ప్రతినిధి):

రాష్ట్రంలో భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా తీసుకు వచ్చిన భూ భారతి చట్టం గొప్పదని షాద్ నగర్హాశాసన సభ్యులు వీర్లపల్లి శంకర్ అన్నారు.
గురువారం కేశంపేట్ లో బి. ఎస్. వై గార్డెన్స్లో భూ భారతి చట్టంపై రైతులకు, ప్రజలకు అవగాహన కల్పించేందుకు నిర్వహించిన రెవెన్యూ సదస్సులో అయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా శాసన సభ్యులు వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికలకు ముందు ధరణి విషయమై ఒక మాటను ఇచ్చారని, ధరణి స్థానంలో ఇచ్చిన మాట ప్రకారం రైతులకు, ప్రజలకు ఉపయోగపడే నూతన చట్టం భూ భారతిని తీసుకు వచ్చారని అన్నారు. రైతులు, ప్రజల అభిప్రాయాలను తీసుకున్న తర్వాత భూ భారతి చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చిందన్నారు. భూమిని రైతులు,ప్రజలు ప్రాణప్రదంగా చూసుకుంటారని, ధరణి పోర్టల్ తీసుకురావడంతో గ్రామాల్లో మనశ్శాంతి లేకుండా పోయిందన్నారు. రైతులు, ప్రజలు,భూ సమస్యలు పరిష్కరించేందుకు ఈ చట్టం తీసుకు వచ్చిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన భూ భారతిహాచట్టం ద్వారా భూ సమస్యలు పరిష్కారమవుతాయని అన్నారు. ఈ చట్టం ద్వారా సమస్యలు ఒక్క పైసా ఖర్చు లేకుండా నిజమైన రైతులకు, ప్రజలకు భూ హక్కులు లభిస్తాయన్నారు. ప్రభుత్వ భూములను కాపాడుతామని, చెరువులను ఆక్రమించినట్లయితే తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈచట్టం ద్వారా ఏవైనా న్యాయపరమైన సమస్యలు తలెత్తినప్పుడు కమిషన్ ఏర్పాటు చేస్తారని, తద్వారా వాటి పరిష్కారానికి చర్యలు చేపడతారని అన్నారు.
ఈ సదస్సులో పాల్గొన్న జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి మాట్లాడుతూ.. భూ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన భూ భారతి చట్టం మార్గదర్శకాలను రైతులు ప్రజలకు తెలియజేసేందుకు జిల్లాలో తొలిసారిగా షాద్ నగర్ నియోజక వర్గంలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. భూ భారతి చట్టంలో భూ సమస్యల పరిష్కారం కోసం కొత్త రూల్స్ వచ్చాయన్నారు. నూతన చట్టం రూల్స్ గురించి తహసీల్దార్లు, నాయబ్ తహసీల్దార్లకు, ఆర్ఐలకు కలెక్టరేట్లో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. రైతులు, ప్రతి ఒక్కరికీ నూతన చట్టం భూ భారతి, దానిలోని అంశాల పట్ల అవగాహన పెంపొందించుకోవాలని అన్నారు. ఇంతకు ముందు ఉన్న ధరణి లో కోల్పోయిన హక్కులు ఏవైతే ఉన్నాయో ఇప్పుడు వచ్చిన కొత్త చట్టంలో ఎలాంటి హక్కులు ఉన్నాయనేది తెలియజేసేందుకే ఈ సదస్సు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. సదస్సులో పాల్గొన్న రైతులు, ప్రజలు ఇంతకు ముందు ధరణి లో ఎలాంటి హక్కులు ఉన్నాయి, ఇప్పుడు భూ భారతి చట్టంలో ఎలాంటి రైట్స్ ఉన్నాయనేది అడిగారు. అడిగిన ప్రతి ఒక్కరికీ కలెక్టర్ వివరించారు. సదస్సుకు హాజరైన ప్రతి ఒక్కరు తమ తమ గ్రామాల్లో నూతనంగా తీసుకు వచ్చిన భూ భారతి చట్టం గురించి ప్రజలకు రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లా స్థాయిలో రైతులకు, ప్రజలకు లీగల్ సర్వీస్ అథారిటీ ద్వారా న్యాయపరమైన సేవలు అందిస్తామన్నారు. నూతన చట్టం ద్వారా తప్పులు సవరించుకోవడానికి అవకాశం ఉందన్నారు. ఎక్కడైనా సమస్యలు ఉన్నట్లయితే తహసీల్దార్ రిపోర్ట్ మొదలుకొని ఆర్డిఓ, కలెక్టర్, ఆపైన సిసిఎల్ఏ వరకు అప్లై చేసుకునే అవకాశం ఉందన్నారు. చట్టంలో ఉన్న ప్రకారం గ్రామ పాలన అధికారులనుహా ప్రభుత్వం నియమించనుందన్నారు. సర్వేయర్ల తోపాటు లైసెన్సుడ్ సర్వేయర్లను భూ సమస్యల పరిష్కారం కోసం వినియోగించుకునేందుకు చట్టం అవకాశం కల్పిస్తుందన్నారు. షాద్ నగర్ నియోజకవర్గం, ఫరూక్ నగర్ మున్సిపల్ కార్యాలయములో భూ భారతి చట్టం-2025 పై అవగాహన సదస్సు లో జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో షాద్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ బాబా, ఆర్డీవో సరిత, కేశంపేట మాజీ జడ్పీటీసీ విశాల శ్రావణ్ రెడ్డి, ఇతర అధికారులతో పాటు మండలంలోని వివిధ గ్రామాల రైతులు ప్రజలు పాల్గొన్నారు.

## భూ భారతి చట్టం రైతుల పాలిట వరం.

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.



మెదక్ జిల్లా, ఏప్రిల్ 17, (పద్మక్రాంతి ప్రతినిధి):

భూములపై రైతులకు పూర్తి యాజమాన్య హక్కులు కల్పించడమే భూ భారతి చట్టమని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.
తూప్రాన్ లింగారెడ్డి గార్డెన్లో నిర్వహించిన భూ భారతి నూతన ఆర్ఓఆర్ చట్టం 2025 అవగాహన కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అవగాహన సదస్సు ప్రారంభానికి ముందు భూభారతి నూతన చట్టంపై, రైతులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. అనంతరం తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు కళా ప్రదర్శనలు నిర్వహించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎలాంటి వివాదాలకు తావు లేకుండా భూములపై రైతులకు పూర్తి యాజమాన్య హక్కులు కల్పించేందుకు, ప్రభుత్వం ఆనేక కొత్త అంశాలను పొందుపరుస్తూ పటిష్టమైన నూతన ఆర్.ఓ.ఆర్ చట్టాన్ని తెచ్చినట్లు ఆయన వివరించారు. భూభారతి చట్టంపై ప్రతి ఒక్కరు సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. భూ భారతి చట్టం ద్వారా ఇప్పుడు పరిష్కరించడానికి అవకాశం కలిగిందని తెలిపారు. ధరణిలో అప్పీలు చేయడానికి అవకాశం లేదని, కేవలం సివిల్ కోర్టు ద్వారా మాత్రమే పరిష్కరించడానికి అవకాశం ఉందన్నారు. ఈ నూతన చట్టం ద్వారా వచ్చే పిర్యాదు ఆధారంగా ఆర్డిఓ, కలెక్టర్ ల్యాండ్ ట్రిబ్యునల్ ద్వారా పరిష్కరించడానికి అవకాశం కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ ఆర్డీవో జయచంద్ర రెడ్డి, తాసిల్దార్, సంబంధిత రెవెన్యూ అధికారులు రైతులు పాల్గొన్నారు.

# రైతుల భూములకు భరోసా కల్పించే చట్టం భూ భారతి.

# జూన్ 2 నుంచి అమలు..






చింతపల్లి పద్మక్రాంతి :

రైతుల భూములకు భరోసా కల్పించే చట్టం భూభారతి చట్టమని జిల్లా కలెక్టర్. ఇలా త్రిపాఠి అన్నారు. గురువారం ఆమె నల్గొండ జిల్లా, దేవరకొండ రెవిన్యూ డివిజన్ పరిధిలోని చింతపల్లి మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన తెలంగాణ భూభారతి చట్టం (భూమి హక్కుల రికార్డు చట్టం)-2025 పై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు హాజరయ్యారు.
రైతులను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల కోసం, ప్రత్యేకించి రైతులకు వారి భూముల పై భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకొచ్చిందని తెలిపారు. ధరణి పోర్టల్ లో లేని అనేక సమస్యలకు పరిష్కారం భూభారతి చట్టం ద్వారా దొరుకుతుందని, జూన్ 2 నుండి ఆన్లైన్లో భూభారతి చట్టం పోర్టల్ పనిచేస్తుందన్నారు. భూములకు సంబంధించిన సమస్యలపై రైతులు మీ -సేవలో లాగే దరఖాస్తు చేసుకోవచ్చని, ఏదైనా సమస్య పరిష్కారానికి దరఖాస్తు చేస్తే నిర్దేశించిన సమయంలో పరిష్కరించడం జరుగుతుందని, ఒకవేళ పరిష్కరించలేక పోతే చాలాన్ ద్వారా చెల్లించిన మొత్తాన్ని తిరిగి చెల్లించడం జరుగుతుందని వెల్లడించారు. ధరణిలో వ్యవసాయ సబ్ డివిజన్ పై ఎలాంటి ప్రస్తావన లేదని , భూభారతి చట్టంలో సబ్ డివిజన్స్ పై ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందన్నారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ 31న భూభారతి చట్టం లోని నిబంధనల ప్రకారం రికార్డులను అప్డేట్ చేయడం జరుగుతుందన్నారు. రైతులు ఇకపై బ్యాంకు రుణాలకు వెళ్ళినప్పుడు భూములకు సంబంధించిన కాగితాలను సమర్పించాల్సిన అవసరం లేదని, భూభారతి పోర్టల్ లో నమోదైన రికార్డుల ఆధారంగానే బ్యాంకు రుణాలు ఇస్తారని తెలిపారు. భూభారతి చట్టంలోని ముఖ్యమైన అంశాలను ఆమె వివరిస్తూ భూభారతీ చట్టంలో మ్యుటేషన్లు ఆటోమేటిక్ గా అవుతాయని ,30 రోజుల్లో మ్యుటేషన్ కాకపోతే 31వ రోజు ఆటోమెటిగ్గా మ్యుటేషన్ జరుగుతుందన్నారు. రిజిస్ట్రేషన్ మ్యుటేషన్, సాదా బైనామా కు సంబంధించిన వివరాలు అన్నింటిని రైతులు ఇతర రైతులతో పంచుకోవాలని, చట్టంపై అందరికీ పెద్ద ఎత్తున అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. భూభారతి చట్టంలోని అంశాలకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే ఆర్డిఓ కార్యాలయాల్లో ఫిర్యాదుల విభాగాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఇక్కడ ఫిర్యాదులను సమర్పించి పరిష్కరించుకోవచ్చని, ఒకవేళ రైతులకు ఎవరికైనా న్యాయసహాయం అవసరమైతే ఉచిత న్యాయ సహాయాన్ని కూడా ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని కలెక్టర్ తెలిపారు. భూ భారతి చట్టం ద్వారా భూములకు సంబంధించిన అవినీతిని అరికట్టి, రెవెన్యూ శాఖను బలోపేతం చేయడానికి ఉపయోగపడుతుందన్నారు.
సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన దేవరకొండ శాసనసభ్యులు నేనావత్. బాలు నాయక్ మాట్లాడుతూ భూ వివాదాలు లేని నియోజకవర్గంగా దేవరకొండ నియోజకవర్గాన్ని తీర్చిదిద్దేందుకు భూ భారతి చట్టం ఉపయోగపడుతుందన్నారు. తమ ప్రభుత్వం 100 సంవత్సరాలు చెప్పుకునేలా ఒక గొప్ప చట్టాన్ని తీసుకొచ్చిందన్నారు. రైతులకు మేలు జరిగేలా ,భూ వివాదాలు లేని చట్టంగా ప్రభుత్వం ఈ చట్టాన్ని తీసుకువచ్చిందన్నారు. భూములకు సంబంధించిన అనేక సమస్యలకు భూభారతి చట్టం ద్వారా పరిష్కారం దొరికిందని, గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణిలో ఇలాంటి ఆకాశము లేదని, ధరణి వల్ల అనేక సమస్యలు వచ్చాయని అన్నారు. భూభారతి చట్టం వల్ల రైతులకు, పేదలకు ఎంతో మేలు కలుగుతుందని తెలిపారు. ఎంతోమంది మేధావులు, అధికారులు భూభారతి చట్టానికి రూపకల్పన చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని నాలుగు జిల్లాలలోని నాలుగు మండలాలలో పైలెట్ ప్రాజెక్టుగా దీన్ని ప్రవేశపెట్టిన తర్వాత చట్టాన్ని తీసుకురావడం జరిగిందని, జూన్ 2 నుండి భూభారతి పోర్టల్ అమల్లోకి వస్తుందన్నారు .అంతేకాక ప్రభుత్వం గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిన గ్రామ పరిపాలన రెవెన్యూ వ్యవస్థను తిరిగి బలోపేతం చేసే విధంగా పదివేల మంది గ్రామ పాలనా అధికారులను నియమించనున్నామని, దీని ద్వారా రెవెన్యూ వ్యవస్థను పటిష్టం చేయడం జరుగుతుందని చెప్పారు .రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ, బీసీ కులగణన, సన్న బియ్యం పంపిణీ ,వంటి ఎన్నో ప్రతిష్టాత్మక కార్యక్రమాలను అమలు చేస్తున్నదని,, వీటన్నిటిని వినియోగించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ భూభారతి చట్టంలోని సెక్షన్లు, వాటి వివరాలపై రైతులకు అవగాహన కల్పించారు .గతంలో ధరణిలో రికార్డుల నిర్వహణ లేదని, ఇప్పుడు రికార్డుల నిర్వహణ ఉంటుందని, భూమి కలిగిన ప్రతి రైతుకు ఆధార్ కార్డు లాగే భూధార్ కార్డు ఇవ్వడం జరుగుతుందని ,గతంలో ఏదైనా సమస్య పరిష్కారం కాకుంటే అప్పిల్ వ్యవస్థ లేదని ,ఇప్పుడు మూడంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని, ప్రతి అంశం భూభారతి పోర్టల్ ఉంటుందని, ఎవరైనా వారి భూములకు సంబంధించిన వివరాలను పరిశీలించుకోవచ్చు అని తెలిపారు. దేవరకొండ ఆడిషనల్ ఎస్పీ మౌనిక, దేవరకొండ ఆర్డీవో .రమణారెడ్డి, తహసిల్దార్ రామకాంత్ శర్మలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం. అలివేలు, , పిఎసిఎస్ చైర్మన్ లింగంపల్లి .వెంకటయ్య ,మాజీ శాసనసభ్యులు యాదగిరి రావు, మాజీ ఎంపీపీ కొండూరు .భవాని పవన్ కుమార్ ,వివిధ గ్రామాల నుంచి వచ్చిన రాజకీయ నాయకులు, రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మొయినాబాద్ మున్సిపాలిటీ చిలుకూరు రెవెన్యూ లో ఉన్న ప్రభుత్వ భూములను రక్షించండి

- గత కొన్నేళ్లుగా కోట్లలో రూపాయల ప్రభుత్వంలో అన్ని ప్రాంతం అవుతున్నాయి
- చేవెళ్ల ఆర్డిఓ చంద్రకళకు ప్రభుత్వ భూమి పై చిలుకూరు గ్రామస్తులు ఫిర్యాదు
- మొయినాబాద్ తహసిల్దార్ గౌతమ్ కుమార్ కు ప్రభుత్వ భూములను తక్షణమే విడిపించాలని వినతిపత్రం





పద్మక్రాంతి, ఏఫ్రిల్17 (చేవెళ్ల- ప్రతినిధి):

మొయినాబాద్ మున్సిపాలిటీలోని ప్రభుత్వ భూములను రక్షించాలంటూ చేవెళ్ల ఆర్డిఓ చంద్రకళకు చిలుకూరు కు చెందిన వ్యక్తులు ఫిర్యాదు చేశారు గురువారం చిలుకూరు రెవెన్యూ లో ఉన్న కోట్ల విలువైన ప్రభుత్వ భూములు అన్యాయంగా స్వాధీన పురుచుకుంటున్నారని పేదవానికి చిన్న స్థలం ఉంటేనే కూల్చే రెవెన్యూ అధికారులు ఎకరాల కొద్ది భూములను దేవుళ్ళ పేరుతో కబ్జాలు విచ్చలవిడిగా చేస్తున్నారని చిలుకూరులో సర్వేనెంబర్ 164 166 లో దాదాపు తొమ్మిది ఎకరాల భూమిని గత రెండేళ్లుగా కబ్జా చేసి సుఖంగా వివిధ కార్యకర్తలను కొనసాగిస్తున్నారని ఫిర్యాదు చేశారు తక్షణమే చర్యలు తీసుకోవాలని కోట్ల విలువైన ప్రభుత్వ భూములను రక్షించి ప్రజాలకు ఉపయోగపడేటట్లు చూడాలని, వారు ఆర్డిఓ ను విన్నపించుకున్నారు, ఇట్టి ఫిర్యాదును స్వీకరించిన ఆర్డీవో చంద్రకళ మాట్లాడుతూ అనుమతులు లేకుండా కజ్జా కాబడిన భూములను రక్షిస్తామని హామీ ఇచ్చారు, వెంటనే మొయినాబాద్ తహసిల్దార్ గౌతమ్ కుమార్ కు ఫోన్ చేసి చిలుకూరు మండలం ప్రభుత్వ భవనం ఖబ్జాలు జరుగుతున్నాయని వాటిపై చర్యలు చేపట్టాలని ఆర్డర్ చేశారు ఫిర్యాదు చేసిన గ్రామస్తులు తిరిగి మొయినాబాద్ మండలంలోని మండల తహసిల్దార్ గౌతం కుమార్ ను కలిసి ప్రభుత్వంలో రక్షించాలని ఆర్డీవో కు ఫిర్యాదు చేసిన దస్తావేజులతో ఎంఆర్ఓ కలిసి వినతిపత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో ప్రేమ్ కుమార్ ప్రభాకర్ దేవకుమార్ పద్మారావు ప్రశాంత్ నవీన్ జయవర్ధన్ కిరణ్ రాజు వెంకటేష్ సునీల్ సుధాకర్ ప్రసాద్ గోపాల్ రమేష్ విజయ్ ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

# వసతి గృహాలు, గురుకులాల్లో పరిశుభ్రత పాటించాలి.

- విద్యార్థుల భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలి.
- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్,

మెదక్ జిల్లా ఏప్రిల్ 17, (పద్మక్రాంతి ప్రతినిధి)

ప్రభుత్వ వసతి గృహాలు, గురుకులాలలో పరిశుభ్రతతో పాటు విద్యనభ్యసిస్తున్న విద్యార్థినీ, విద్యార్థుల కు క్వాలిటీ విద్య అందేలా చూడడంతో పాటు భద్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. మనోరాబాద్ మండలంలోని కూచారం కేజీ. బీవీ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో కలెక్టర్ తోపాటు ఆర్డీవో జై చంద్రారెడ్డి, తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, పంచాయతీ రాజ్ ఈ.ఈ నరసింహులు పాల్గొన్నారు.
కేజీ.బీవీ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలోని వంట గదులు, వాష్ రూంలలో పరిశుభ్రతను పరిశీలించారు. స్టోర్ రూంను , స్టాక్ రిజిస్టర్ లను పరిశీలించారు. విద్యార్థినిలతో కలిసి కలెక్టర్ భోజనం చేశారు. విద్యార్థినిలతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మినరల్ వాటర్ అందుబాటులో ఉందా?మెను ప్రకారం భోజనం వడ్డిస్తున్నారా ?అంటూ ప్రశ్నించారు. విద్యార్థినుల సానుకూల సమాధానం వ్యక్తం చేయడంతో కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు.




ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. విద్యార్థుల పట్ల శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందని, విద్యార్థినిలకు మెనూ ప్రకారం రుచి, శుచికరమైన భోజనం అందించాలని కోరారు. నాణ్యమైన గుణాత్మక విద్య అందించి విద్యార్థినులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాలని సూచించారు.



RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
తెలుగు దినపత్రిక

# రజనీ కూలీకి తెలుగులో డిమాండ్






సూపర్ స్టార్ రజనీకాంత్ నుండి సినిమా వస్తుందంటే చాలు ఇండియా వైడ్‌గా ఆడియెన్స్ ఆసక్తిగా ఎదురు చేస్తుంటారు. చాలా కాలం తర్వాత 'జైలర్' సినిమాతో సత్తా చాటి.. రజనీ మార్కెట్‌ని ఇండస్ట్రీకి తిరిగి పరిచయం చేశాడు. చివరగా 'వేట్టయాన్' చిత్రంతో ఆడియెన్స్ ముందుకు రాగా ఇప్పుడు 'కూలీ' చిత్రంతో రాబోతున్నారు. లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ మూవీ షూటింగ్ పూర్తి కావచ్చింది. ఇప్పటికే రజనీకాంత్ కూడా తన షూటింగ్ పార్ట్ ను ముగించేశారు. మిగతా షూటింగ్ పార్ట్ ను లోకేష్ కనగరాజ్ త్వరగా పూర్తి చేసే పనిలో నిమగ్నం అయ్యారు. ఈ మూవీలో నాగార్జున ఓ కీలకమైన పాత్రలో కనిపించబోతున్నాడు. అయితే తాజాగా ఓ వార్త వైరల్ అవుతుంది. ఈ మూవీ ఆగస్టు 14న విడుదల కానున్నట్లు చిత్రం బృదం వారు ఇప్పటికే అధికారికంగా ప్రకటించగా.'కూలి' పై తెలుగు ప్రేక్షకులో కూడా భారీ అంచనాలు పెట్టుకున్నారు. దానితో సినిమా తెలుగు హక్కుల కోసం అత్యంత భారీ ధరను డిమాండ్ చేస్తున్నట్లు టాక్. ప్రస్తుతం అందుతున్న సమాచారం ప్రకారం ఈ సినిమా తెలుగు వర్షన్ హక్కుల కోసం ఏకంగా రూ.40 కోట్ల వరకు మేకర్స్ డిమాండ్ చేస్తున్నట్లు వార్తలు వస-్తున్నాయి. ఇందులో నిజం ఎంతుందో తెలియదు. దాదాపు ఈ మూవీ తెలుగు రాష్ట్రాల్లో రూ.80 కోట్లకు మించిన గ్రాస్ కలెక్షన్లను వసూలు చేయాలి. అలా అయితేనే టాలీవుడ్ బాక్స్ ఆఫీస్ దగ్గర హిట్ స్టేటస్‌ను అందుకునే అవకాశం ఉంటుంది.

# ఓదెలకు సీక్వెల్‌గా.. ఓదెల-2 మూవీ

## అరంధతి, అఖండల కలయికలా సాగినకథ




మంచి ఆదరణ దక్కించుకున్న సినిమా 'ఓదెల రైల్వేస్టేషన్'. -క్రైమ్ థ్రిల్లర్‌గా ముస్తాబైన ఈ చిత్రానికి కొనసాగింపుగా ఇప్పుడు సూపర్ నేచురల్ హారర్ థ్రిల్లర్ నేపథ్యంతో 'ఓదెల 2'ను తీసుకొచ్చారు దర్శక, రచయిత సంపత్ నంది. తమన్నా కీలక పాత్ర పోషించిన ఈ చిత్రం విడుదలయ్యింది. ఇది ఓదెల గ్రామంలో జరిగే కథ. ఆ ఊరిలో కొత్తగా పెళ్ళైన అమ్మాయిల్ని అత్యాచారం చేసి చంపుతున్న తిరుపతి ని అతని భార్య రాధ (హెబ్బా పటేల్) నరికి చంపి జైలుకు వెళ్తుంది. తిరుపతి పీడ విరగడైందని ప్రజలు ఆనందపడేలోపు అతని ఆత్మ.. ప్రేతాత్మగా మారి ఊరి ప్రజలపై పగ తీర్చుకోవడం మొదలు పెడుతుంది. ఊరిలో రెండు పెళ్లిళ్లు జరగ్గా.. తిరుపతి ప్రేతాత్మ వేరొకరి శరీరంలోకి ప్రవేశించి, ఆ నవ వధువుల్ని అత్యాచారం చేసి చంపేస్తుంది. దీంతో తిరుపతి భయంకర దుష్టశక్తిగా మారాడన్న విషయం ఓదెల వాసులకు తెలుస్తుంది. మరి ఆ తర్వాత ఏమైంది? తిరుపతి ప్రేతాత్మ ఓదెలలో ఇంకెన్ని ప్రాణాలు బలి తీసుకుంది? ఓదెలను కాపాడటానికి వచ్చిన నాగ సాధువు భైరవి (తమన్నా)కి.. తిరుపతి ప్రేతాత్మకు మధ్య ఎలాంటి పోరు నడిచింది?అన్నది చిత్ర కథ. ఓదెల తొలి భాగం కథ ఎక్కడైతే ముగిసిందో.. అక్కడి నుంచే ఈ సీక్వెల్ కథ మొదలవుతుంది. అయితే అది పూర్తిగా క్రైమ్ థ్రిల్లర్ సినిమాగా సాగితే.. ఇది మాత్రం ఆధ్యాత్మిక అంశాలతో ముడిపడి ఉన్న సూపర్ నేచురల్ హారర్ థ్రిల్లర్‌గా ముస్తాబైంది. కథలో 'అరుంధతి' ఛాయలు.. కథానాయిక క్యారెక్టరైజేషన్ విషయంలో 'అఖండ' చిత్రం గుర్తు రాక మానవు. దర్శకుడు సంపత్ కథను రాసిన తీరు.. తెరపైకి తీసుకొచ్చిన విధానం చూస్తే ఈ రెండు హిట్ సినిమాల్ని మిక్సీలో వేసి బయటకు తీశాడేమో అన్న ఫీలింగే కలుగుతుంది. ఓదెల'లో తిరుపతి తలను పట్టుకుని రాధ పోలీస్‌స్టేషన్‌కు రావడంతో కథ మొదలవుతుంది. అక్కడి నుంచి ప్రేక్షకుల్ని కథలో వెనక్కి తీసుకెళ్లాడు దర్శకుడు. రాధ జైలుకు వెళ్లాక తిరుపతి శవానికి ఊరి ప్రజలు సమాధి శిక్ష విధించడం.. కట్ చేస్తే ఆ వెంటనే అతను ప్రేతాత్మగా పురుడు పోసుకోవడం.. సమాధి నుంచి బయటకొచ్చి నవవధువును అత్యాచారం చేసి హత్య చేయడం.. ఎలిమెంట్స్ అన్నీ థ్రిల్లింగ్‌గానే ఉంటాయి. కానీ, ఆ తర్వాత నుంచే కథంతా రొటీన్‌గా మారిపోతుంది. తిరుపతి ఆత్మ పదే పదే ఒకే రీతిలో సమాధిలో నుంచి బయటకొచ్చే తీరు.. నవవధువుల్ని బలి తీసుకునే విధానం అంతా రిపీట్ మోడ్‌లో చూస్తున్నట్లే ఉంటుంది. విరామానికి ముందు భైరవి పాత్రను కథలోకి తీసుకొచ్చారు దర్శకుడు. దీనికోసం ఆవుల్ని కాపాడే యాక్షన్ సీక్వెన్స్‌తో ఆమెకు ఓ ఎలివేషన్‌ను ఏర్పాటు- చేశారు. ద్వితీయార్ధం పూర్తిగా భైరవి ÷ఎ తిరుపతి ప్రేతాత్మ నేపథ్యంలో సాగుతుంది. కానీ, వీళ్లిద్దరి మధ్య జరిగే పోరులో బలమైన సంఘర్షణ కనిపించదు. 'అరుంధతి'లో పశుపతి భీకర ప్రేతాత్మగా మారడానికి బలమైన బ్యాక్‌స్టోరీ ఉంటుంది. కానీ, దీంట్లో తిరుపతి అంతటి స్థాయి భీకర ప్రేతాత్మగా మారడాన్ని మెచ్చే విధంగా చూపించలేకపోయారు. అలాగే భైరవిగా తమన్నా పాత్రకు ఇచ్చిన ఎలివేషన్‌కు.. ఆ తర్వాత తిరుపతి ప్రేతాత్మతో జరిగే పోరులో ఆమె తలపడే విధానానికి అసలే మాత్రం పొంతన ఉండదు. ఓ మామూలు ప్రేతాత్మ ముందు శివశక్తి అయిన ఆమె పదే పదే నిలువలేకపోవడమన్నది సగటు- ప్రేక్షకుడికి రుచించదు. పతాక సన్నివేశాల్లో భైరవి, తిరుపతి ప్రేతాత్మ మధ్య జరిగే ఓ భీకర పోరు, మాస్ మూమెంట్స్ ప్రేక్షకుల్ని కాస్త మెప్పిస్తాయి. అయితే కథనంలో బలం లేదన్న తీరు సగటు ప్రేక్షకుడు చర్చించుకోవడం గమనార్హం.








# ఓటిటిలోకి వచ్చేసిన శివంగి చిత్రం

యంగ్ హీరోయిన్ ఆనంది, వరలక్ష్మి శరత్ కుమార్ ప్రధాన పాత్రల్లో నటించిన తాజా చిత్రం 'శివంగి'. క్రైమ్ థ్రిల్లర్ జానర్‌లో తెరకెక్కిన ఈ చిత్రం మార్చి 7న ప్రేక్షకుల ముందుకు వచ్చి.. బాక్సాఫీస్ వద్ద మిక్స్‌డ్ టాక్ సొంతం చేసుకుంది. ఈ థ్రిల్లర్ మూవీలో ఆనంది, వరలక్ష్మి శరత్‌కుమార్ పవర్ ఫుల్ పెర్ఫార్మెన్స్ లు అందించారు. బిగినింగ్ నుంచి ఎండింగ్ వరకు ప్రేక్షకుల్ని కట్టిపడేసే స్క్రీన్ ప్లే తో ఈ చిత్రం ప్రేక్షకులను కట్టిపడేసింది. ఇందులో భాగంగా తాజాగా ఎలాంటి ప్రకటన లేకుండా ఈ మూవీ అనూహ్యంగా అప్పుడే ఓటీటీలోకి వచ్చింది. 'శివంగి' మూవీ గురువారం నుంచి ప్రముఖ తెలుగు ఓటీటీ 'ఆహా' లో స్ట్రీమింగ్ అవుతుంది. తెలుగుతో పాటు తమిళ్ లో అందుబాటులోకి వచ్చింది. ఈ విషయాన్ని సోషల్ మీడియా వేదికగా ఆహా ఓటీటీ- సంస్థ వెల్లడించింది.. అలాగే 'ఒకరోజు. జీవితాంతం పోరాటం. సత్యభామ కథ మిమ్మల్ని ప్రతిదానికి ప్రశ్నించేలా చేస్తుంది. అది హత్యా లేక ఆత్మహత్యా?' అంటూ క్యాప్షన్ ఇచ్చారు.




# కేరళ సినిమా అవార్డుల ప్రదానం

## ది గోట్ లైఫ్‌కు 9 అవార్డులు

తిరువనంతపురం వేదికగా 54వ కేరళ రాష్ట్ర చలనచిత్ర అవార్డుల వేడుక ఎంతో అట్టహాసంగా జరిగింది. ఈ వేడుకకు మలయాళ చిత్ర పరిశ్రమకు చెందిన నటీనటులు, ప్రముఖులు అంతా హాజరు కాగా, కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్, ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు అవార్డులు అందించారు. ఇందులో భాగంగా 'ఆడుజీవితం' చిత్రానికి గాను స్టార్ హీరో పృథ్వీరాజ్ సుకుమారన్ ఉత్తమ నటుడిగా అవార్డు అందుకున్నాడు..అంతే కాదు ఈ చిత్రం మరో తొమ్మిది విభాగాల్లో అవార్డులు సొంతం చేసుకొని సత్తా చాటింది. మలయాళ సూపర్ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ నటించిన ఈ 'ఆడు జీవితం' (ది గోట్ లైఫ్) మూవీలో సౌదీలో కూలీలు పడే కష్టాలను చూపిస్తూ.. దర్శకుడు బ్లెస్సీ ఎంతో అద్భుతంగా తెరకెక్కించాడు. గత ఏడాది మార్చి 28న థియేటర్లలో విడుదలైన ఈ మూవీ ఆడియెన్స్‌ను ఎంతగానో ఆకట్టుకుంది. ఎన్నో ఏళ్ళు కష్టపడి తీసిన ఈ చిత్రం అంచనాలకు తగ్గట్లుగా భారీ విజయం అందుకుంది. ఓవరాల్‌గా రూ.150 కోట్లకు పైగానే వసూళ్లు సాధించి మలయాళంలో అత్యధిక కలెక్షన్లు సాధించింది. ఈ చిత్రంలో అమలా పాల్ హీరోయిన్‌గా నటించింది. మైత్రీ మూవీ మేకర్స్ తెలుగు రాష్ట్రాల్లో విడుదల చేసింది.'ఆడు జీవితం' చిత్రం ఇలా తొమ్మిది విభాగాల్లో అవార్డులు సొంతం చేసుకోవడం హీరోకి ఎంతో గర్వకారణం అని అభినందించారు.

# ఆర్ఆర్ఆర్‌లో ఎన్టీఆర్ అసమాన నటన

స్టార్ హీరో ఎన్టీఆర్‌పై దర్శక ధీరుడు రాజమౌళి ప్రశంసలు కురిపించారు. 'ఆర్ఆర్ఆర్: బిహైండ్ అండ్ బియాండ్' డాక్యుమెంటరీ జపాన్‌లో విడుదల కానుంది. దీని ప్రచారంలో భాగంగా జపాన్ వెళ్లిన రాజమౌళి అక్కడి మీడియాతో మాట్లాడుతూ ఎన్టీఆర్ నటనపై ప్రశంసలు కురిపించారు. 'ఆర్ఆర్ఆర్' సినిమాలోని 'కొమురం భీముడో' పాట గురించి ప్రస్తావించారు. కొమురం భీముడోలాంటి కష్టమైన పాటను చిత్రీకరించడం నాకు చాలా సులభమైందంటే దానికి కారణం ఎన్టీఆర్ అనిప్రశంసించాడు. అతడు గొప్ప నటుడని అందరికీ తెలుసు. కానీ, ప్రత్యేకించి ఆ పాటలో తారక్ నటన మరో స్థాయిలో ఉంటుంది. అతడి శరీరంలోని అణువణువుతోనూ హావభావాలు పలికించాడు. నేను ఆ పాట చిత్రీకరణలో అతడి ముఖంపై కెమెరా పెట్టి పాట ప్లే చేశాను అంతే. అది ఎంతో గొప్పగా వచ్చింది. ఈ పాట వెనక కొరియోగ్రాఫర్ ప్రతిభ కూడా ఉంది. తారక్‌ను ఎలా కట్టాలి, ఎలా వేలాడదీయాలో బాగా ఆలోచించి కొరియోగ్రఫీ చేశారని రాజమౌళి గుర్తు చేశారు. ఈ సినిమా తెర వెనక సంగతులతో రూపొందించిన 'ఆర్ఆర్ఆర్: బిహైండ్ అండ్ బియాండ్' డాక్యుమెంటరీ నెట్‌ఫ్లిక్స్‌లో విడుదలై మంచి ఆదరణను సొంతం చేసుకుంది. ఇప్పుడు జపాన్ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైంది. ప్రస్తుతం ఎన్టీఆర్ బాలీవుడ్‌లోనూ తన సత్తా చాటేందుకు సిద్ధమయ్యారు. అయాన్ ముఖర్జీ దర్శకత్వంలో వార్2లో నటిస్తున్నారు.



**జపాన్‌లో డాక్యుమెంటరీ విడుదలపై రాజమౌళి ప్రశంసలు**



Printed, Published and Owned by Ganji. Venkatesh, Printed At Nandini Printers H.NO . 3-29, Mankhal Village, Tukkuguda Muncipalty, Maheswaram Mandal, Ranga Reddy District - Pin Code 501359 And Published From H.NO. 3-29, Mankhal Village, Tukkuguda Muncipalty, Maheswaram Mandal, Ranga Reddy District - Pin Code 501359 Telangana State. Editor Ganji Venkatesh
RNI NO: TELTEL /2022/85167, Phone NO 9705347284, Email ID:Padmakranthi2022@gmail.com.